



రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.





# వెన్నెల - 2
# తెలుగు వాచకం
## ఏడో తరగతి
(ఇతర మాధ్యమాల వారికోసం)

Free

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు



SCERT TELANGANA

# తెలంగాణ వైభవం

తీయ తేనియ సోన నా తెలంగాణ
వీర చరితల కోన నా తెలంగాణ

1) తరగలై గోదారి – తలస్నాన మయ్యింది
నురగలై కృష్ణమ్మ – నీ కాళ్ళు కడిగింది
తల్లి నీ కడుపులో – తరగనన్ని గనులు
సింగరేణీ సిరులు – నల్ల బంగరు పొరలు
॥ తీయ ॥

2) పోతన్న కైతలో – పొంగి పొరలిన భక్తి
రుద్రమ్మ చాటింది – నీ పరాక్రమ శక్తి
పాల్కురికి కవనాన – దేశి పదములబాట
పలుకె బంగారమౌ – రామదాసుని పాట
॥ తీయ ॥

3) ఎములాడ వేల్పునకు – కోడె మొక్కుల కొలుపు
జాన్‌పాడు సైదులు – పీరి దట్టీల మెరుపు
మెదకు చర్చిలో తళుకు – క్రీస్తు కథలను తెలుపు
తెలగాణదీ నేర్పు – సామరస్యము నిలుపు
॥ తీయ ॥

4) రామప్ప శిల్పాల – రాజిల్లెడీ సొరు
నింగి నంటిన తీరు – నిలిచె చార్మినారు
అడవిలో దేవుడు – భద్రాద్రి రాముడు
ఆదివాసికి దీము – కుంరమ్ము భీముడు
॥ తీయ ॥

# తెలుగు వారాలు, తిథులు, ఋతువులు, మాసాలు

**వారాలు :**

1) ఆదివారం
2) సోమవారం
3) మంగళవారం
4) బుధవారం
5) గురువారం
6) శుక్రవారం
7) శనివారం

**తిథులు :**

1) పాడ్యమి
2) విదియ
3) తదియ
4) చవితి
5) పంచమి
6) షష్ఠి
7) సప్తమి
8) అష్టమి
9) నవమి
10) దశమి
11) ఏకాదశి
12) ద్వాదశి
13) త్రయోదశి
14) చతుర్దశి
15) పూర్ణిమ లేదా అమావాస్య

**ఋతువులు :**

1) వసంత ఋతువు
2) గ్రీష్మ ఋతువు
3) వర్ష ఋతువు
4) శరదృతువు
5) హేమంత ఋతువు
6) శిశిర ఋతువు

**మాసాలు :**

1) చైత్రం
2) వైశాఖం
3) జేష్ఠం
4) ఆషాఢం
5) శ్రావణం
6) భాద్రపదం
7) ఆశ్వయుజం
8) కార్తీకం
9) మార్గశిరం
10) పుష్యం
11) మాఘం
12) ఫాల్గుణం

SCERT TELANGANA

# వెన్నెల - 2

## తెలుగు వాచకం (ఇతర మాధ్యమాల వారికోసం)

## ఏడో తరగతి


### సంపాదకమండలి

**డా॥ నందిని సిధారెడ్డి,** అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

**ఆచార్య ఎస్.వి.సత్యనారాయణ,** ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య,** ప్రధానాచార్యులు, ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యాకళాశాల, వరంగల్.

### సమన్వయం, విషయనిపుణులు

**తహసీన్ సుల్తానా,**
ప్రొఫెసర్,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు పాఠ్యపుస్తకాల కో-ఆర్డినేటర్,
ప్రా.పా., కన్నాల, మంథని (మం),
పెద్దపల్లి జిల్లా.

**చిత్రాలు : బి. కిషోర్ కుమార్,** ఉపాధ్యాయుడు, ఊట్కూరు, నిడమనూరు (మం.), నల్లగొండ జిల్లా.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**టి. విజయకుమార్,** ఐ.ఎ.ఎస్.,
సంచాలకులు,
పాఠశాల విద్యాశాఖ,
తెలంగాణ, హైదరాబాద్.

**బి. శేషుకుమారి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**ఎస్. వెంకటేశ్వర శర్మ**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.


విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

**"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"**


**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22


SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2019*
*New Impression 2020, 2021*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA

# ముందుమాట

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల వ్యావహారిక భాష 'తెలుగు'. ప్రజల దైనందిన వ్యవహారాల్లో తెలుగు భాషోపయోగం తప్పనిసరి. తెలంగాణలో నివసిస్తున్నవారందరూ తెలుగు భాషలో పట్టు సాధించాలి. రాష్ట్రంలోని విద్యార్థులు మన సంస్కృతి, సాహిత్యం, చరిత్ర, వైభవాల గురించి పిల్లలు తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇందుకోసం 2018 ఏప్రిల్ మాసంలో రాష్ట్రంలో 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నవారందరూ తెలుగును నేర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని రూపొందించింది. తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠి, బెంగాలీ, తమిళంతో పాటు గిరిజన భాషలు మాతృభాషగాగల వారు నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును తప్పనిసరిగా నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 2018-19 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థులను దృష్టిలోపెట్టుకొని సరళమైన తెలుగువాచకాలను రూపొందిస్తున్నది. 2019-20 విద్యా సంవత్సరం కోసం 7వ తరగతి తెలుగువాచకాన్ని 'వెన్నెల-2' పేరుతో రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ రూపొందించింది.

ప్రాథమికోన్నత స్థాయిలో పిల్లలు వారి వారి మాతృభాషా సామర్థ్యాలతో 6వ తరగతిలోకి ప్రవేశిస్తారు. వీరు 6వ తరగతిలో తెలుగులో విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, సరళ గుణింత పదాలను చదువడం, రాయడం నేర్చుకొని ఉంటారు. వీటికి కొనసాగింపుగా 'వెన్నెల-2' అనే పేరుతో ఏడో తరగతికి పాఠ్యపుస్తకాన్ని రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ రూపొందించింది. ఈ వాచకంలో మూడు విభాగాలున్నాయి. మొదటి విభాగంలో పిల్లలు విని ఆనందించడానికి, మాట్లాడడంకోసం 'జాతీయ జండా', 'నేస్తాలు', 'మన సంస్కృతి', 'పద్యాలు' మొదలగువాటిని విలువలు, దేశభక్తిని పెంపొందించడానికి పొందుపరచారు. రెండో విభాగంలో 6వ తరగతిలో నేర్చుకున్న అంశాలను పునశ్చరణ చేయడానికి అనగా సరళ పదాలు, గుణింత పదాలపై పునరభ్యాసం కల్పిస్తూ, ఒత్తులను పరిచయం చేయడానికి సంసిద్ధతా పాఠాలున్నాయి. మూడో విభాగంలో పిల్లలు ద్విత్వ, సంయుక్తాక్షర పదాలను, వాక్యాలను, చిన్న చిన్న పేరాలు, కథలు, సామెతలు, పొడుపు కథలు మొదలగునవి ఉన్నాయి. అర్థవంతంగా చదువడం, రాయడం నేర్చుకోవడానికి సన్నివేశ చిత్రాలతోకూడిన అభినయ గేయాలు, అభ్యాసాలున్నాయి. ప్రతి పాఠంలో భాషా సామర్థ్యాలను, ఆశిస్తున్న అభ్యసన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని అభ్యాసాలున్నాయి. ఇది వాచకంగా, అభ్యాస పుస్తకంగా కూడా ఉపయోగపడుతుంది.

ఏడో తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఈ వాచకం మొదట ఉంది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. ఏడో తరగతిలో తెలుగు నేర్చుకునే పిల్లలు సంవత్సరాంతానికి తెలుగును విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, చదువడం, రాయడం వంటివి చేయగలగాలి.

మాతృభాషను బోధించుటకన్నా పిల్లలకు ఇతర భాషను నేర్పడంలోనే ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత విరివిగా మాట్లాడిస్తూ, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేట్లు, స్వేచ్ఛగా మాట్లాడే భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయనిపుణులుగా సేవలందించిన భాషావిభాగ సభ్యులకు, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసిన వారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 01-02-2019
స్థలం : హైదరాబాద్.

సంచాలకులు
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.



SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- ❖ ఇతర మాధ్యమాలకు చెందిన విద్యార్థులు 6వ తరగతి నుండే తెలుగును అభ్యసించడం ప్రారంభిస్తారు. అయితే 7వ తరగతి పూర్తయ్యేసరికి తప్పనిసరిగా విని అర్థంచేసుకోవడం, ధారాళంగా చదువడం, మూడునాలుగు వాక్యాలను సొంతంగా రాయడం చేయగల్గాలి. ఇందుకనుగుణంగా ప్రణాళికాబద్ధంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. పాఠ్యపుస్తకానికే పరిమితం కాకుండా అదనపు పదజాల పట్టికలను, సామగ్రిని తప్పనిసరిగా రూపొందించుకొని వినియోగించాలి.
- ❖ ఈ వాచకాన్ని బోధించడానికి ముందు 'ఉపాధ్యాయులకు సూచన'ల ఆధారంగా సాధించాల్సిన సామర్థ్యాలను, అభ్యసన ఫలితాలను చదివి అర్థం చేసుకోవాలి. పాఠాలను పరిశీలించి ప్రణాళిక రూపొందించుకొని బోధన ప్రారంభించాలి.
- ❖ ఈ పాఠ్యపుస్తకంలో మూడు విభాగాలున్నాయి. మొదటి విభాగంలో పిల్లలకు తెలుగు భాషను పరిచయం చేయడానికి, విలువలు, దేశభక్తిని పెంపొందించడానికి వీలుగా 'వినండి-మాట్లాడండి' పేరుతో గేయాలు, పద్యాలున్నాయి. వీటిని పిల్లలతో పాడించాలి, అభినయం చేయించాలి. వాటిలో ఇచ్చిన ప్రశ్నల ఆధారంగా మాట్లాడించాలి. ఈ విభాగానికి 6 పీరియడ్లు అవసరమౌతాయి. జూన్ మాసంలో వీటిని బోధించాలి.
- ❖ రెండో విభాగంలో సంసిద్ధత పాఠాలున్నాయి. ఈ పాఠాలలో 6వ తరగతిలో నేర్చుకొన్న వర్ణమాల, సరళ పదాలు, గుణింత పదాల పునరభ్యాసం కోసం ఒత్తులను పరిచయం చేయడానికి అభ్యాసాలున్నాయి. వీటిని బోధించడానికి 14 పీరియడ్లు అవసరమౌతాయి. జూన్ మాసంలో వీటిని బోధించాలి.
- ❖ మూడో విభాగం పిల్లలకు ద్విత్వాలు, సంయుక్తాలు, పేరాలు, కథలు, సామెతలు, పొడుపు కథలు మొదలగువాటిని అర్థవంతంగా చదువడం, రాయడం నేర్చుకోవడానికి ఉద్దేశించినది. దీంట్లో 21 పాఠాలున్నాయి. వీటిని బోధించడానికి 108 పీరియడ్లు అవసరమౌతాయి. ఒక్కో పాఠానికి సగటున 5 పీరియడ్లు అవసరం కావచ్చు. వీటిని జూలై మాసం నుండి ఫిబ్రవరి మాసాంతం వరకు బోధించాలి.
- ❖ మొదటి పీరియడ్‌లో బొమ్మ గురించి మాట్లాడించడం. గేయాన్ని అభినయంతో పాడించడం నేర్పాలి. గేయాన్ని చార్టుపై రాసి ప్రదర్శించాలి. ప్రొజెక్టర్ ఉంటే దాని ద్వారా చూపించవచ్చు. 'వినడం-మాట్లాడడం' అభ్యాసంలోని ప్రశ్నలను అడగడం ద్వారా పిల్లలతో మాట్లాడించాలి.
- ❖ రెండో పీరియడ్‌లో 'చదువండి' సామర్థ్యానికి చెందిన అభ్యాసాలను చేయించాలి. గేయంలోని ఒత్తుల పదాలను, ద్విత్వ, సంయుక్తాక్షరాలను గుర్తింపచేయాలి. ఇందుకోసం గేయంతోపాటు, కీలక పదం, కీలక పదంలోని అక్షరాలకు చెందిన పదాల కార్డులు (ఫ్లాష్ కార్డులు) వినియోగించాలి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

- మూడు, నాల్గో పీరియడ్ళలో 'రాయడం' అభ్యాసాలు చేయించాలి. వీటిని నేర్పడానికి నల్లబల్లను ఉపయోగించాలి. రెండు గీతల మధ్యలో ఎలా రాయాలో పిల్లలకు నల్లబల్లపై రాసి చూపించాలి. పిల్లలు సొంతంగా రాసేలా ప్రోత్సహించాలి. రాయించడానికి ముందు పిల్లలతో మాట్లాడించాలి.
- ఐదో పీరియడ్ళోలో 'సృజనాత్మక' అభ్యాసాన్ని చేయించాలి. ఐతే రెండో రోజు నుండి మొదటి ఐదు నిమిషాలు పిల్లలతో మాట్లాడించడం, గేయాన్ని పాడించి అభినయం చేయించిన తరువాతనే అభ్యాసాలను ప్రారంభించాలి.
- ఈ పాఠ్యపుస్తకాన్ని ఉపయోగించడం ద్వారా విద్యాసంవత్సరాంతానికి సాధించాల్సిన సామర్థ్యాల జాబితా పాఠ్యపుస్తకంలో (viii) పేజీలో ఉంది. వీటిని పిల్లలు సాధించేలా చూడాలి.
- ప్రారంభంలో పిల్లలు వారి మాతృభాషలో మాట్లాడుతారు. ఐతే మనం వాటిని తెలుగు భాషలో ఏమంటారో పరిచయం చేయాలి. సాధారణంగా పిల్లలు పదాలతో ప్రారంభించి క్రమంగా వాక్యాలను మాట్లాడడానికి అలవాటుపడతారు. పిల్లలు ఇలా మాట్లాడేటప్పుడు దోషాలను ఎత్తిచూపకూడదు. వారి భాషతో పోల్చి తెలుగులో ఎలా మాట్లాడాలో అర్థం చేయించాలి.
- తెలుగు పాఠ్యపుస్తకంతోపాటు తప్పనిసరిగా పిల్లలదగ్గర ఒక నోటు పుస్తకం కూడా ఉండాలి. ప్రతి రోజూ పిల్లలతో పదాలు రాయించాలి. ఉక్తలేఖనం చేయించాలి.
- నిత్యజీవితంలో వినియోగించే పదాల ఆధారంగా చదువడం, రాయడంకోసం అభ్యాసాలున్నాయి. తెలిసిన పదాలలోని అక్షరాలతో ఏర్పడే నూతన పదాలను చదివించడం, రాయించడానికి అభ్యాసాలున్నాయి.
- పాఠాలను బోధించేప్పుడు పిల్లలతో వీలైనన్ని పదాలు, వాక్యాలు చెప్పించాలి. వాటిని నల్లబల్లపై రాసి చదివించాలి.
- ఉపాధ్యాయులు ప్రణాళికబద్ధంగా బోధించాలి. ప్రతి పాఠానికి కింది విధంగా పాఠ్యప్రణాళిక రాయాలి.

  1. పాఠంపేరు 2. అవసరమైన పీరియడ్ళ సంఖ్య 3. సాధించాల్సిన సామార్థ్యాలు 4. పీరియడ్ళ వారీ విభజన

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనా వ్యూహం | సామగ్రి / వివరాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

5. ఉపాధ్యాయుని తయారీ, అదనపు సమాచారసేకరణ 6. ఉపాధ్యాయుల ప్రతిస్పందనలు

- నిరంతర సమగ్ర మూల్యాంకనానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలున్నాయి. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలుగా నిర్వహిస్తారు.
- మొదటి నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని మౌఖికంగా అనగా వినడం, మాట్లాడడం, వర్ణమాల, సరళ పదాలను చదువడం ఆధారంగా నిర్వహించాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో భాషాసామర్థ్యాలకు చెందిన అభ్యాసాల ఆధారంగా ప్రశ్నలు రూపొందించాలి.
- పిల్లలకు తెలుగు భాషపైన పట్టు రావడానికి తప్పనిసరిగా వార్తాపత్రికలు, మేగజైనులు, బాలసాహిత్యం అనగా చిత్ర కథలు, కార్టూన్లు, అభినయ గేయాలు మొదలగువాటిని చదివించాలి. పిల్లలకు చదువడం రాదు అని అనుకోకూడదు. వాటిని మొదట ఉపాధ్యాయులు చదివి వినిపించాలి, అనిపించాలి, ఆ తదుపరి చదువమనాలి.



SCERT TELANGANA

# వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

SCERT TELANGANA

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
కో-ఆర్డినేటర్, కన్నాల, మంథని, పెద్దపల్లి జిల్లా.

**ఎల్.ఎం.ప్రసాద్,** తె.ప.,
సి.పి.ఎల్. అంబర్‌పేట్, హైదరాబాద్.

**అవుసల భానుప్రకాశ్,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా., లోనికలాన్,
మునిపల్లి మండలం, సంగారెడ్డి

**గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా. చెన్నూరు, మంచిర్యాల.

**ఎస్. విజయభాస్కర్,** టి.పి.,
జి.హెచ్.ఎస్., చాంద్రాయణగుట్ట,
హైదరాబాద్.

**పల్లి మాధవి,** టి.పి.,
భారతీయ విద్యాభవన్, జూబ్లిహిల్స్,
ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**ఎస్. జ్యోతి,** టి.పి.,
జి.హెచ్.ఎస్.టి.డి. సింగ్,
బాబానగర్, హైదరాబాద్.

**సముద్రాల శ్రీనివాసాచార్య,** ఎస్.ఎ.,
జి.ప.ఉ.పా., నర్సాపూర్, వెంకటాపూర్ మం.
జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా.

**కటుకోజ్వల మనోహరాచారి,** ఎస్.ఎ.,
జి.ప.ఉ.పా.(బాలికలు), కోరుట్ల, జగిత్యాల జిల్లా.

**సనా ఫాతిమా,** టి.పి.,
యం.ఎస్.క్రియేటివ్ పాఠశాల,
హైదరాబాద్.

**పల్లెర్ల రామమోహనరావు,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా. వేముల,
మూసాపేట, మహబూబ్‌నగర్.

**గాజుల రవీందర్,** స్కూ.అ.,
జి.హెచ్.ఎస్, కార్ఖానగడ్డ, కరీంనగర్

**సంబరాజు రవిప్రకాశ రావు,** ఎస్.జి.టి.,
ప్రా.పా., గోవిందాయిపల్లె తాండ,
కడ్తాల్, రంగారెడ్డి.

**చక్రవర్తుల శ్రీనివాస్,** టి.పి.,
జడ్.పి.హెచ్.ఎస్., చర్లపల్లి,
వరంగల్ రూరల్.

**కోట సుకన్య,** ఎస్.జి.టి.,
జి.పి.ఎస్, జవహర్‌నగర్,
ముషీరాబాద్, హైదరాబాద్.

**పురిమళ్ల సునంద,** స్కూ.అ.,
కె.వి.ఎమ్.జడ్.పి.ఎస్.ఎస్., ఆళ్ళపాడు,
బోనకల్, ఖమ్మం.

**కె. ఉపేందర్ రావు,** ఎస్.జి.టి.,
యం.పి.పి.ఎస్., పీర్యాతాండ,
తుర్కపల్లి, యాదాద్రి భువనగిరి.

**కె.కె.వేంకటశర్మ,** టి.పి.,
జి.హెచ్.ఎస్., మొఘల్‌పుర నెం-1,
హైదరాబాద్.

**ఎ. శైలజా రాణి,** ఎస్.ఎ.,
ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాదు.

---

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.



SCERT TELANGANA

# ఏడో తరగతి పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసనాఫలితాలు

**I. విని అర్థం చేసుకోవడం, స్వేచ్ఛగా మాట్లాడడం**

- గేయాలు/పాటలు, పద్యాలు, కథలు, పొడుపు కథలు, సామెతలు విని అర్థంచేసుకోగలగాలి.
- విన్న అంశం గురించి ఎవరు? ఏమిటి? ఎక్కడ? వంటి ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలగాలి.
- సూచనలు విని అర్థంచేసుకొని ఆ ప్రకారం చేయగలగాలి.
- వింటున్నప్పుడు అక్షరాలమధ్య ధ్వని భేదాలు గుర్తించగలగాలి. స్పష్టోచ్చారణ చేయగలగాలి.
- తెలిసిన, చూసిన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడగలగాలి.
- బొమ్మల ఆధారంగా మాట్లాడగలగాలి. అనగా ఎవరున్నారు? ఏం జరుగుతున్నది? ఏం చేస్తున్నారు? వంటి అంశాలు చెప్పగలగాలి.
- గేయాలు, పాటలు రాగంతో భావంతో పాడగలగాలి.
- తెలిసిన కథలు సొంతమాటల్లో చెప్పగలగాలి. పొడుపులకు విడుపులను చెప్పగలగాలి.
- సామెతలను అర్థం చేసుకొని వినియోగించగలగాలి.

**II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం**

- గేయాలు/పాటలు, చిన్న చిన్న కథలు, పొడుపు కథలు, సామెతలు మొదలగువాటిని ధారాళంగా చదువగలగాలి, అర్థం చేసుకోగలగాలి.
- గేయాలు/పాటలు వంటి వాటిలో వాక్యాలు, ప్రాస పదాలు, కీలక పదాలను గుర్తించగలగాలి.
- చదువుతున్న విషయంలోని కోరిన పదాలను, వేరుగా ఉన్న పదాలను గుర్తించగలగాలి. సూచనలకు అనుగుణంగా చదువగలగాలి.

**III. రాయడం.**

- సరళ పదాలు, గుణింత పదాలు, ఒత్తుల పదాలు, వాక్యాలను తప్పులు లేకుండా రాయగలగాలి.
- ఇచ్చిన పదాలతో వాక్యాలు రాయగలగాలి.
- బొమ్మల ఆధారంగా పదాలు, వాక్యాలు, పేరా రాయగలగాలి.
- తెలిసిన దాని గురించి ఒకటి రెండు పేరాలు సొంతంగా రాయగలగాలి.
- ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి.

**IV. సృజనాత్మకత.**

- గేయాలను అభినయంతో పాడగలగాలి.
- బొమ్మలుగీసి, రంగులువేసి పదాలు రాయగలగాలి.
- అభినయగేయాలు పాడిగించగలగాలి.
- బొమ్మల ఆధారంగా కథలు రాయగలగాలి.
- బొమ్మల సంభాషణలను ఊహించి చెప్పగలగాలి.
- వ్యక్తిగత వివరాలు / బయోడేటాను రాయగలగాలి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# విషయ సూచిక


| క్ర.సం. | పాఠం | నేర్చుకోవాల్సినవి | పీరియళ్ళ సంఖ్య | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| I. | **వినండి-మాట్లాడండి**<br>1) జాతీయ జండా<br>2) నేస్తాలు<br>3) మన సంస్కృతి<br>4) నీతి పద్యాలు | వినడం, అర్థం చేసుకోవడం, మాట్లాడడం, అభినయం చేయడం. | 6 | జూన్ | 2<br>3<br>4<br>5 |
| II. | **సంసిద్ధత పాఠాలు**<br>1) వర్ణమాల<br>2) సరళ పదాలు<br>3) గుణింత పదాలు<br>4) ఒత్తులు – పరిచయం | వర్ణమాలలోని అక్షరాలను చదువడం, రాయడం, సరళ పదాలు, గుణింత పదాలను ధారాళంగా చదువడం, తప్పులు లేకుండా రాయడం, ఒత్తులను గుర్తించడం. | 14 | జూన్ | 6<br>7<br>11<br>17 |
| III. | **పాఠాలు** ఒత్తుల పదాలు వాక్యాలు | చదువడం – రాయడం | | | |
| 1. | నక్క | ‘ ్క ’ ఒత్తు | 5 | జూలై | 19 |
| 2. | ముగ్గు | ‘ ్గ ’ ఒత్తు | 5 | జూలై | 23 |
| 3. | పిచ్చుక | ‘ ్చ ’ ఒత్తు | 5 | జూలై | 27 |
| 4. | గజ్జెలు | ‘ ్జ ’ ఒత్తు | 5 | ఆగష్టు | 31 |
| 5. | చెట్టు | ‘ ్ట ’ ఒత్తు | 5 | ఆగష్టు | 35 |
| 6. | లడ్డు | ‘ ్డ ’ ఒత్తు | 5 | ఆగష్టు | 39 |
| 7. | అత్త | ‘ ్త ’ ఒత్తు | 5 | సెప్టెంబరు | 43 |
| 8. | పెద్దల మాట | ‘ ్ద ’ ఒత్తు | 5 | సెప్టెంబరు | 47 |
| 9. | ఉన్న ఊరు | ‘ ్న ’ ఒత్తు | 5 | అక్టోబరు | 51 |
| 10. | ఒప్పు | ‘ ్ప ’ ఒత్తు | 5 | అక్టోబరు | 55 |
| 11. | కొబ్బరికాయ | ‘ ్బ ’ ఒత్తు | 5 | నవంబరు | 59 |
| 12. | గుమ్మడి | ‘ ్మ ’ ఒత్తు | 5 | నవంబరు | 63 |
| 13. | కొయ్యబొమ్మ | ‘ ్య ’ ఒత్తు | 5 | నవంబరు | 67 |
| 14. | గొర్రె | ‘ ్ర ’ ఒత్తు | 5 | డిసెంబరు | 71 |
| 15. | పిల్లలం | ‘ ్ల ’ ఒత్తు | 5 | డిసెంబరు | 75 |
| 16. | దువ్వెన | ‘ ్వ ’ ఒత్తు | 5 | డిసెంబరు | 79 |
| 17. | ధనుస్సు | ‘ ్స ’ ఒత్తు | 5 | జనవరి | 83 |
| 18. | పెళ్ళి | ‘ ్ళ ’ ఒత్తు | 5 | జనవరి | 88 |
| 19. | పరమానందయ్య శిష్యులు | భాషా సామర్థ్యాలు | 6 | జనవరి | 93 |
| 20. | పొడుపు కథలు | భాషా సామర్థ్యాలు | 6 | ఫిబ్రవరి | 97 |
| 21. | సామెతలు | భాషా సామర్థ్యాలు | 6 | ఫిబ్రవరి | 101 |


SCERT TELANGANA

# I. వినండి-మాట్లాడండి

## 1) జాతీయ జెండా



మూడు రంగులున్నజెండ
మురిసిపోయె ఊరినిండ
జాతి గౌరవం నిలుపగ
జనులకున్న పెద్ద అండ

గాంధితాత చేతులలో
కదలాడిన మేటి జెండ
మంచుకొండ సిగమీద
అల్లాడే మన జెండా

ఈ జండా నీడలోనె
పోరాడిరి మన వీరులు
ఈ జెండా నిలుపుటకే
చనిపోయిరి మన వారలు

ఈ జెండా చేతబూని
పూజిద్దాం దేశాన్ని
ఈ జెండా నీడలోన
విడిచేద్దాం ద్వేషాన్ని

– డా॥ దాశరథి కృష్ణమాచార్యులు

**మాట్లాడండి :-**

1) జెండా వందనం ఎప్పుడెప్పుడు చేస్తారు?
2) ఈ గేయం ద్వారా జెండా గురించి ఏమి తెలుసుకొన్నారు?
3) జెండాకు మనం ఎందుకు వందనం చేయాలి?

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 2) నేస్తాలు

మంచి మార్గం చూపేవారూ
కష్టాల్లో కాపాడేవారూ
ప్రేమతో నన్ను పిలిచేవారూ
నేస్తాలు! నానేస్తాలూ!

ఆటపాటలతో మురిసేవారూ
కమ్మని కబుర్లు చెప్పేవారూ
కలకాలం కలిసుండేవారూ
నేస్తాలు! నా నేస్తాలూ!

కల్లాకపటం ఎరుగని వారూ
కులమత భేదం పట్టనివారూ
హెచ్చు తగ్గులు ఎంచనివారూ
నేస్తాలూ! నా నేస్తాలూ!

సమతా మమతలు పెంచేవారూ
సౌజన్యాన్ని పంచేవారూ
ఎల్లవేళలా కాచేవారూ
నేస్తాలూ! నా నేస్తాలూ!!



**మాట్లాడండి :-**

1) ఈ గేయంలో ఎవరి గురించి ఉన్నది?
2) మంచి నేస్తాలని ఎవరిని అంటారు?
3) నీకున్న మంచి మిత్రులు ఎవరు? ఎందుకు వారు మంచి మిత్రులు?

SCERT TELANGANA

# 3) మన సంస్కృతి



మన దేశం - మన సంస్కృతి
మరచిపోకుమన్నా!
మంచి మార్గమునకు నీదు
మనసు తిప్పుమన్నా!

మనలోనే మంచిగలదు
మనలోనే చెడుపుగలదు
మనల మనము సవరించుటె
మహాయాగమన్నా!

మనతోనే దేశానికి
మహా భాగ్యమన్నా!
అందరు ఒకటైనపుడె
అదీ పండుగన్నా!

అందని కోరికల కొరకు
అలమటించకన్నా!
కలదానితో తృప్తి పొంది
కమ్మగ బతుకన్నా!

*- మడిపడిగ బలరామాచార్య*

**మాట్లాడండి :-**

1) ఈ పాటలో దేని గురించి ఉన్నది?
2) మనను మనం సవరించుకోవడం అంటే ఏమిటి?
3) మంచి మార్గంలో నడవటం అంటే ఏమిటి?
4) మంచి మార్గంలో ఎందుకు నడవాలి?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 4) నీతి పద్యాలు

కింది పద్యాలను కంఠస్థం చేయండి, చదువండి.



1) అనువుగాని చోట నధికులమనరాదు
కొంచమైననదియు గొదువగాదు
కొండ అద్దమందు గొంచెమై యుండదా
విశ్వదాభిరామ వినురవేమ!

(వేమన శతకం)



2) ఉపకారికి నుపకారము
విపరీతము కాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడె నేర్పరి సుమతీ!

(సుమతీ శతకం)



3) తెనుగుదనము వంటి తీయందనము లేదు
తెనుగుకవుల వంటి ఘనులు లేరు
తెనుగుతల్లి సాధుజన కల్పవల్లిరా
లలిత సుగుణ జాల! తెలుగుబాల!

(తెలుగుబాల శతకం)



4) వాక్కుకున్న పదును వాడికత్తికి లేదు
మార్చగలదు మాట మనిషి మనసు
జారవలదు నోరు జాగ్రత్త! జాగ్రత్త!
శబ్దములకు గొప్ప శక్తి గలదు

(నందూరి రామకృష్ణమాచార్యులు ప్రగతి గీత నుంచి)

పై పద్యాలు వేటి గురించి ఉన్నవి? ఏమి తెలుసుకొన్నారు?

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

# II. సంసిద్ధత పాఠాలు

## 1. వర్ణమాల

కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదువండి.

**అచ్చులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ం | ఁ | ః | |

**హల్లులు**

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

- ఎరుపు రంగులో ఉన్న అక్షరాలను పలుకండి.
- నీలం రంగులో ఉన్న అక్షరాలను పలుకండి.
- గులాబి రంగులో ఉన్న అక్షరాలను పలుకండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 2. సరళ పదాలు

**I.** కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదువండి.


అరక


కమలం


ఈత


తబల


పడవ


హంస


శనగ


చదరంగం


ఆట


జడ


ఊయల


ఉంగరం


శంఖం


ఝషం


కంఠం


ఢంక


రథం


ఫలం


భవనం

అ

అక్షరం

**II.** పై పదాలలోని అక్షరాలు కాకుండా 'వర్ణమాల'లోని మిగతా అక్షరాలు రాయండి.

___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___

___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___

SCERT TELANGANA

**III.** కింది పదాలను చదువండి. గులాబి రంగు అక్షరాలను విడిగా పలుకండి. వాటిని వర్ణమాలలో చూపండి.


| | | | |
|---|---|---|---|
| అల | కల | తగరం | వరం |
| ఆట | ఖగం | కథ | శంక |
| ఇల | గడ | దండ | ఉష |
| ఈక | ఘనం | ధర | సంపద |
| ఉమ | చరణం | నగ | హలం |
| ఊడ | పింఛం | పగ | కళ |
| ఎండ | జత | ఫలం | క్షణం |
| ఏతం | ఝషం | బలం | అంపం |
| ఐదవ | టంకం | భజన | అవతల |
| ఒక | మఠం | మన | ఆభరణం |
| ఓడ | డబడబ | యమ | తలగడ |
| ఔర | ఢంక | రసం | పడమర |
| అంబ | కణం | లక్ష | నందనవనం |


SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## IV. కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి.

SCERT TELANGANA

## V. వర్ణమాలలోని అక్షరాలతో పదాలను తయారుచేసి, కింది పట్టికలో రాయండి.

| రెండు అక్షరాల పదాలు | మూడు అక్షరాల పదాలు | నాలుగు అక్షరాల పదాలు |
|---|---|---|
| | | |

## VI. కింది పట్టికలోని పదాలను చదువండి. వాటితో వీలైనన్ని వాక్యాలు తయారుచేయండి.

| | | | |
|---|---|---|---|
| | | నమలగలం | |
| | చకచక | అరవగలం | |
| | గబగబ | చదవగలం | |
| మనం | కరకర | ఉరకగలం | |
| | గజగజ | నడవగలం | |
| | లకలక | వణకగలం | |
| | | అనగలం | |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 3. గుణింత పదాలు

**I.** కింది పట్టికలో పై గళ్ళలోని అచ్చులను చదువండి. కింది గళ్ళలోని వాటి గుర్తులను ఎలా పలుకాలో చెప్పండి.

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ |
|---|---|---|---|---|---|---|
| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ |

| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ |
|---|---|---|---|---|---|
| ె | ే | ై | ొ | ో | ౌ |

**II.** కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. వీటిలోని గుణింతాక్షరాలకు '◯' చుట్టండి.



పాప


మిరప


పీట


తలుపు


దూడ


చెవి


మేక


చైను


బొంగరం


దోమ


గౌను


గృహం

SCERT TELANGANA

**III.** కింది పట్టికలోని గుణింత పదాలను చదువండి. ఏయే గుణింతాక్షరాలకు పదాలు లేవో చెప్పండి.

| గుణింతం | | పదాలు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న |
| ఆ | ా | కాడ | గాలం | చాయ | జామ | టాక | డాబా | తాత | దానం | నావ |
| ఇ | ి | కిటికి | గిలక | చివర | జింక | టింగు | డింగరి | తిలకం | దివిటి | నిజం |
| ఈ | ీ | కీటకం | గీత | చీర | జీడి | టీకా | డీలా | తీగ | దీపం | నీడ |
| ఉ | ు | కుండ | గుడి | చురుకు | రాజు | కాటు | శివుడు | తురుము | దురద | నుదురు |
| ఊ | ూ | కూజా | గూడు | చూరు | జూలు | టూకి | గూడు | తూము | దూరం | నూరు |
| ఋ | ృ | కృప | గృహం | చృ | జృ | టృ | డృ | తృణం | దృ | నృపుడు |
| ఎ | ె | కెరటం | గెలుపు | చెలుక | జెండా | టెంక | దండెం | తెలుపు | పందెం | నెల |
| ఏ | ే | కేక | గేదె | చేను | జేబు | టేకు | డేగ | తేలు | దేవుడు | నేల |
| ఐ | ై | కైక | గైరి | చైనా | జైలు | టైరు | డై | తైలం | దైవం | నైజం |
| ఒ | ొ | కొడుకు | గొడుగు | చొరవ | జొ | టొ | డొంక | తొందర | దొర | నొసలు |
| ఓ | ో | కోడలు | గోడ | చోటు | జోల | టోపి | డోలు | తోట | దోస | నోరు |
| ఔ | ౌ | కౌముది | గౌరి | చౌక | జౌళి | టౌ | డౌ | తౌడు | దౌడు | నౌక |
| ం | ం | కంప | గంప | చందనం | జంతువు | టంకం | డంబం | తంగేడు | దండ | నంది |

SCERT TELANGANA

## పదాలు

| ప | బ | మ | య | ర | ల | వ | శ | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పాట | బాజా | మామ | యాగం | రాగం | లాభం | వాన | శాపం | సాగరం | హారం | భళా |
| పిలక | బిరడా | మిరప | హాయి | రింగు | లింగం | వింత | శిరం | సిగ | హిమం | తాళి |
| పీట | బీర | మీగడ | ఓయీ | రీము | లీటరు | వీధి | శీతలం | సీసా | హీనం | ఖాళీ |
| పులుపు | బురద | మునుగు | యువత | రుచి | కాలు | వాయువు | శునకం | సుందరం | హుండి | తళుకు |
| పూలు | బూటు | మూలుగు | యూరప్ | రూపం | లూటి | మావూరు | శూలం | సూది | హూనం | ళూ |
| పృథివి | బృందం | మృగం | యృ | రృ | లృ | వృక్షం | శృంగం | సృజన | హృదయం | ళృ |
| పెరుగు | బెరడు | మెడ | పోయెను | రెండు | లెంప | వెదురు | శె | సెలవు | హె | ళె |
| పేరు | బేరం | మేడ | యే | రేగు | లేత | వేరు | శేషం | సేరు | హేమం | కళేబరం |
| పైసలు | బైరాగి | మైదాకు | యై | రైతు | లై | వైరం | శైలి | సైకిలు | హైమ | ళై |
| పొగరు | బొంగరం | మొసలి | యొక | రొద | లొసుగు | వొ | శొంఠి | సొగసు | హొయలు | ళొ |
| పోరు | బోనం | మోసం | యోగి | రోకలి | లోటు | పోరు | శోభ | సోమరి | హోరు | కాళోజి |
| పౌరుడు | బౌ | మౌనం | యౌ | రౌతు | లౌకికం | వౌ | శౌరి | సౌధం | హౌరా | ళౌ |
| పంది | బంతి | మంద | యంత్రం | రంపం | లంక | వంద | శంఖం | సంత | హంస | తాళం |

SCERT TELANGANA

## IV. కింది బొమ్మలను చూడండి. సరైన పేరును గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
|  | కోకిల | పావురం | కాకి | చిలుక |
|  | మామిడి | పనస | జామ | దోస |
| **13** | పదమూడు | పదహారు | పదిహేను | పదకొండు |
|  | కమల | బంతి | గులాబీ | జాజి |
|  | కాకర | బీర | ఆనప | బెండ |

## V. కింది వాక్యాలను చదువండి. గుణింతాక్షరాలకు '◯' చుట్టండి.

1) తోటలో ఎరుపు గులాబీలు పూశాయి.

2) మేము రోజూ ఆటలు ఆడుకుంటాము.

3) బడిలో మేము పాటలు పాడాము.

4) గౌరి సైకిల్‌పై సంతకు పోయింది.

5) హైదరాబాదులో గోలకొండ కోట ఉంది.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



## VI. కింది పట్టికలో గుణింతాక్షరాలను రాయండి.

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
| క | | | | | | | | | | | | |
| గ | | | | | | | | | | | | |
| చ | | | | | | | | | | | | |
| జ | | | | | | | | | | | | |
| ట | | | | | | | | | | | | |
| డ | | | | | | | | | | | | |
| త | | | | | | | | | | | | |
| ద | | | | | | | | | | | | |
| న | | | | | | | | | | | | |
| ప | | | | | | | | | | | | |
| బ | | | | | | | | | | | | |
| మ | | | | | | | | | | | | |
| య | | | | | | | | | | | | |
| ర | | | | | | | | | | | | |
| ల | | | | | | | | | | | | |
| వ | | | | | | | | | | | | |
| శ | | | | | | | | | | | | |
| ష | | | | | | | | | | | | |
| స | | | | | | | | | | | | |
| హ | | | | | | | | | | | | |
| ళ | | | | | | | | | | | | |

SCERT TELANGANA



## VII. కింది బొమ్మలను చూడండి. పేర్లు రాయండి.









4









## VIII. కింది పట్టికలో గుణింత పదాలను రాయండి.

| ా | ి | ీ | ు | ూ | ె |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |

| ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

# 4. ఒత్తులు - పరిచయం

**I.** కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. ఒత్తు అక్షరాన్ని గుర్తించి “గుర్తు”ను ☐ లో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
|  | - నక్క | - క్క | - ‘ క ’ ఒత్తు | ☐ |
|  | - ముగ్గు | - గ్గ | - ‘ గ ’ ఒత్తు | ☐ |
|  | - పిచ్చుక | - చ్చ | - ‘ చ ’ ఒత్తు | ☐ |
|  | - గజ్జెలు | - జ్జె | - ‘ జ ’ ఒత్తు | ☐ |
|  | - చెట్టు | - ట్ట | - ‘ ట ’ ఒత్తు | ☐ |
|  | - లడ్డు | - డ్డ | - ‘ డ ’ ఒత్తు | ☐ |
|  | - అత్త | - త్త | - ‘ త ’ ఒత్తు | ☐ |
|  | - పెద్దలమాట | - ద్ద | - ‘ ద ’ ఒత్తు | ☐ |

SCERT TELANGANA

 - ఉన్న ఊరు - న్న - ‘ న ’ ఒత్తు

 - ఒప్పు - ప్ప - ‘ ప ’ ఒత్తు

 - కొబ్బరికాయ - బ్బ - ‘ బ ’ ఒత్తు

 - గుమ్మడి - మ్మ - ‘ మ ’ ఒత్తు

 - కొయ్యబొమ్మ - య్య - ‘ య ’ ఒత్తు

 - గొర్రె - ర్ర - ‘ ర ’ ఒత్తు

 - పిల్లలం - ల్ల - ‘ ల ’ ఒత్తు

 - దువ్వెన - వ్వ - ‘ వ ’ ఒత్తు

 - ధనుస్సు - స్సు - ‘ స ’ ఒత్తు

 - పెళ్ళి - ళ్ళి - ‘ ళ ’ ఒత్తు


SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 1. నక్క - ద్రాక్ష ( క - ్క )



నక్క ఒకటి తోటలోని ద్రాక్ష పండ్లు చూసింది
పండ్లనందుకోవాలని పలుమారులు ఎగిరింది
ఎంత ఎగిరినా చిక్కలేదు బిక్కమొహం వేసింది
అందనట్టి ద్రాక్ష పులుపు అంటు నక్క వెళ్ళింది

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి.

ఆ) బొమ్మలో ఏమేమి ఉన్నాయి? వాటి గురించి చెప్పండి.

ఇ) బొమ్మలో ఉన్న కథ ఎప్పుడైనా విన్నారా? అటువంటి కథ ఇంకేమైనా మీకు తెలిస్తే చెప్పండి.

## II చదువండి

అ) కింది వాక్యాలను గేయంలో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) నక్క వెళ్ళిపోయింది

2) ద్రాక్షపండ్లు చూసింది

3) బిక్క మొహం వేసింది

ఆ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తించండి. వాటిని స్పష్టంగా పలుకండి.

ఒక - నక్క  కంకి - చక్కిలం

కెరటం - తక్కెడ  పాకుట - చెక్కుట

ఇ) కింది పదాలను చదువండి. 'క - ్క' ఒత్తు ఉన్న పదాలకు గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| చక్కెర | నక్కిన | అక్కడ | తక్కువ |
| దిక్కైన | నెక్కొండ | అక్కొంటు | కొక్కొరోకో |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

ఈ) కింది పదాలను చదువండి. ' ్క ' ఉన్న అక్షరాల కింద గీత గీయండి. వాటిని స్పష్టంగా పలుకండి.

| | | | |
|---|---|---|---|
| అక్క | చెమ్కి | జట్కా | ఉత్కళ |
| కర్కాటకం | ముష్కరుడు | మర్కటం | ఉల్కలు |

## III రాయండి



అ) కింది ' క ' గుణింతానికి ' ్క ' ఒత్తు పెట్టి రాయండి.

| క | కా | కి | కీ | కు | కూ | కె | కే | కై | కొ | కో | కౌ | కం | కః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్క | క్కా | | | | | | | | | | | | |

ఆ) మీకు తెలిసిన కొన్ని ' ్క ' ఒత్తు పదాలను రాయండి.

ఉదా: చెక్కిలి, ఎక్కువ, ________, ________, ________, ________


ఇ) కింది పదాల ఆధారంగా అర్థవంతమైన వాక్యాలను రాయండి.

| | | | |
|---|---|---|---|
| నేను<br>నాకు<br>ఆమె<br>టీచర్<br>నాన్న | అక్క | తో<br>కు | బడికి వెళ్ళాను<br>మిఠాయి తెచ్చాడు<br>మంచి స్నేహితురాలు<br>చాక్లెట్ ఇచ్చింది<br>పాఠం చెప్పింది |

SCERT TELANGANA

ఈ) కింది చిత్రాలను చూసి వాటి పేరు రాయండి.

1)  ____________________

2)  ____________________

3)  ____________________

ఉ) కింది పదాలను జతపర్చండి. వాటిని రాయండి.

| | |
|---|---|
| 1) ఆమె | దిక్కు |
| 2) నక్క | కష్టపడాలి |
| 3) ఎక్కువ | వేసింది |
| 4) బిక్కముఖం | చక్కని చుక్క |
| 5) తూర్పు | ద్రాక్షపండ్లను చూసింది |

## IV సృజనాత్మకత



అ) 'నక్క – ద్రాక్ష పండు' కథ తెలుసుకొన్నారు కదా? దీన్ని మీ సొంత మాటల్లో రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 2. ముగ్గు ( గ - ్గ )

చూడ చక్కని ముగ్గు - రిక్కలా ముగ్గు
రంగు రంగుల ముగ్గు - రతనాల ముగ్గు
కన్నులకు ఇంపైన - కమలాల ముగ్గు
అమ్మాయి వేసింది - అందాల ముగ్గు



SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి



అ) పాఠంలోని గేయాన్ని పాడండి.

ఆ) పాఠం బొమ్మను చూడండి. ఆ బొమ్మలో ఏమేం ఉన్నాయో చెప్పండి.

ఇ) ఏ పండుగ రోజు వాకిళ్ళ నిండా ముగ్గులు వేస్తారు?

ఈ) తెలంగాణలోని పల్లెటూర్లు ఎప్పుడైనా చూసారా? మీరు చూసిన విషయాలు చెప్పండి.

# II చదువండి



**అ) కింది వాక్యాలను గేయంలో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.**

1) రతనాల ముగ్గు

2) కన్నులకు ఇంపైన

3) అందాల ముగ్గు

**ఆ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తించండి. వాటిని స్పష్టంగా పలుకండి.**

మగ - మగ్గం    రగు - రగ్గు

పగ - పగ్గం    ఊగు - ముగ్గు


**ఇ) కింది పదాలను చదువండి. ' గ - ్గ ' ఒత్తు ఉన్న పదాల కింద గీత గీయండి. వాటిని స్పష్టంగా పలుకండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| దిగ్గజం | మొగ్గ | అగ్గి | రగ్గు | ఉగ్గు | లగ్గం |
| సద్గతి | ముద్గలం | ఖడ్గం | దుర్గం | నిర్గమం | పుల్గు |
| వర్గం | భర్గుడు | దుర్గ | సిగ్గు | మొగ్గ | దగ్గు |
| మొగ్గు | మగ్గం | దగ్గర | బగ్గీ | గడుగ్గాయి | సగ్గుబియ్యం |

SCERT TELANGANA

ఈ) బొమ్మకు సరియగు పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

1)  మగ్గం    రగ్గు    ముగ్గు

2)  రగ్గు    ముగ్గు    మగ్గం

ఉ) కింది వాక్యాలను చదువండి. ' ్గ ' పదాల కింద గీత గీయండి.

1) గోలకొండ దుర్గం ఎంతో విశాలమైనది.

2) రాజు, రమణ దుర్గ గుడికిపోయారు.

3) శివాజి ఎన్నో దుర్గాలను జయించాడు.

4) వేదవతి ముగ్గులు వేసింది.

5) జాజి మొగ్గలు తెల్లగా ఉన్నాయి.

6) గోదావరి ఖనిలో బొగ్గు గనులు కలవు.

## III రాయండి



అ) కింది ' గ ' గుణింతానికి ' ్గ ' ఒత్తు పెట్టి రాయండి.


| గ | గా | గి | గీ | గు | గూ | గె | గే | గై | గొ | గో | గౌ | గం | గః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| గ్గ | గ్గా | | | | | | | | | | | | |

ఆ) మీకు తెలిసిన కొన్ని ' ్గ ' ఒత్తు పదాలు రాయండి.

ఉదా: మగ్గిన, ________, ________, ________, ________, ________

SCERT TELANGANA

ఇ) కింది బొమ్మలను చూసి వాటి పేరు రాయండి.

1)  ____________________

2)  ____________________

3)  ____________________

ఈ) కింది పదాలను జతపర్చండి. వాటినుపయోగించి వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1) | రంగుల | మొగ్గ | ____________________ |
| 2) | జాజి | బొగ్గు | ____________________ |
| 3) | నల్లని | రగ్గు | ____________________ |
| 4) | చలికి | ముగ్గు | ____________________ |

## IV సృజనాత్మకత



అ) మీకు నచ్చిన ఏదైనా ఒక ముగ్గును గీసి రంగులు వేయండి.


SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 3. పిచ్చుక ( చ - ్చ )



ముచ్చట మీరగ పిచ్చుక ఒకటి
ఎండిన పుల్లలనేరి తెచ్చెను
నచ్చిన చోటున మెచ్చిన రీతిన
పిచ్చుక చక్కని గూడును కట్టెను
వెచ్చని గూటిన ముచ్చట పడుతూ
పిచ్చుక హాయిగ కాలం గడిపెను

SCERT TELANGANA

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# I వినండి - మాట్లాడండి

అ) పాఠంలోని గేయాన్ని పాడండి. గేయంలో దేని గురించి ఉన్నదో చెప్పండి.

ఆ) పాఠం బొమ్మను చూడండి. ఆ బొమ్మలో ఏమేం ఉన్నాయో చెప్పండి.

# II చదువండి

అ) కింది వాక్యాలను గేయంలో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) నచ్చిన చోటున మెచ్చిన రీతిన

2) చక్కని గూడును కట్టెను

3) ముచ్చట పడుతూ

4) ఎండిన పుల్లల నేరి తెచ్చెను

ఆ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తించండి. వాటిని స్పష్టంగా పలుకండి.

| | | | |
|---|---|---|---|
| చూచుట | పిచ్చుక | కాచిన | తెచ్చిన |
| పచనం | మచ్చ | చూచి | పచ్చి |
| ఎచట | పచ్చడి | దంచు | ఇచ్చు |

ఇ) కింది పదాలను చదువండి. ' చ - ్చ ' ఒత్తు ఉన్న అక్షరాల కింద గీత గీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఇచ్చట | హెచ్చరిక | తెచ్చాను | కచ్చకాయ | వెచ్చాలు |
| వచ్చాడు | గిచ్చాడు | వచ్చిన | పచ్చిమిర్చి | పచ్చీసు |
| కచ్చురం | అచ్చుకాగితం | కచ్చూరం | నిచ్చెన | అచ్చెరువు |
| వచ్చేరు | ఇచ్చేరు | కచ్చేరి | హెచ్చైన | ముచ్చెమటలు |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

ఈ) కింది పదాలను చదువండి. ' ్చ ' ఒత్తు అక్షరాల కింద గీత గీయండి. వాటిని స్పష్టంగా పలుకండి.

కాల్చుట ఊడ్చుట ఓదార్చుట ఏడ్చుట

పేర్చుట కార్చిచ్చు నేర్చుట కూర్చుట

## III రాయండి



అ) కింది ' చ ' గుణింతానికి ' ్చ ' ఒత్తు పెట్టి రాయండి.

| చ | చా | చి | చీ | చు | చూ | చె | చే | చై | చొ | చో | చౌ | చం | చః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చ్చ | చ్చా | | | | | | | | | | | | |

ఆ) మీకు తెలిసిన కొన్ని ' ్చ ' ఒత్తు పదాలు రాయండి.

ఉదా: హెచ్చరిక, ________, ________, ________, ________


ఇ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి.



________



________



________



________

SCERT TELANGANA

**ఈ) కింది పదాలను ఉపయోగించి వాటిని సొంతవాక్యాలలో రాయండి.**

ఉదా: ఓదార్చుట – రవి ఏడుస్తుంటే తాత ఓదార్చాడు.

1) పిచ్చుక : ______________________

2) పచ్చడి : ______________________

3) వెచ్చని : ______________________

4) మచ్చ : ______________________

5) ముచ్చట : ______________________

## IV సృజనాత్మకత



**అ) పిచ్చుక బొమ్మను గీసి రంగులు వేయండి. దీని గురించి 3 వాక్యాలు రాయండి.**

SCERT TELANGANA




# 4. గజ్జెలు ( జ - ్జ )

బుజ్జిపాప బుజ్జిపాప ముద్దుగున్నది

బుజ్జిపాప కాళ్ళకేమొ గజ్జెలున్నవి

గజ్జెలతో బుజ్జిపాప తిరుగుతున్నది

తిరుగుతుంటె గజ్జెలన్ని ఘల్లుమన్నవి



SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) పాఠంలోని గేయాన్ని పాడండి.

ఆ) పాఠం బొమ్మను చూడండి. ఆ బొమ్మలో ఏమేం ఉన్నాయో చెప్పండి.

# II చదువండి

అ) కింది వాక్యాలను గేయంలో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) బుజ్జిపాప ముద్దుగున్నది

2) తిరుగుతున్నది

3) గజ్జెలన్ని ఘల్లుమన్నవి

4) బుజ్జిపాప కాళ్ళకేమొ గజ్జెలున్నవి

ఆ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తించండి. వాటిని స్పష్టంగా పలుకండి.

| | | | |
|---|---|---|---|
| బంజెరు | - గజ్జెలు | జాజి | - బుజ్జిపాప |
| గుంజీలు | - బజ్జీలు | కూజా | - బుజ్జాయి |

ఇ) కింది పదాలను చదువండి. ' జ - జ ' ఒత్తు ఉన్న అక్షరం కింద గీత గీయండి. వాటిని స్పష్టంగా పలుకండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మజ్జిగ | గుజ్జు | గజ్జెలు | అర్జీ | దర్జాగ | దర్జీ |
| నిర్జలం | నిర్జీవం | విసర్జన | ఆర్జన | ఖర్జూరం | పర్జన్యం |
| | దౌర్జన్యం | దుర్జనుడు | సజ్జనుడు | | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

ఈ) కింది వాక్యాలను చదువండి. ' జ ' ఒత్తు పదాలను ( ) లో రాయండి.

1) రజని బజ్జీలు తిన్నది. ( )

2) అన్నయ్య మజ్జిగతో అన్నం తిన్నాడు. ( )

3) బుజ్జిమేక చేనులో మేత మేసింది. ( )

## III రాయండి

అ) కింది ' జ ' గుణింతానికి ' ్జ ' ఒత్తు పెట్టి రాయండి.

| జ | జా | జి | జీ | జు | జూ | జె | జే | జై | జొ | జో | జౌ | జం | జః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| జ్జ | జ్జా | | | | | | | | | | | | |


ఆ) మీకు తెలిసిన కొన్ని ' ్జ ' ఒత్తు పదాలు రాయండి.

ఉదా: గజ్జెలు, ________, ________, ________, ________, ________

ఇ) కింది బొమ్మల పేర్లు రాయండి.

1)  ____________________

2)  ____________________

3)  ____________________

SCERT TELANGANA

ఈ) కింది పదాలను కలుపుతూ వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| అమ్మ<br>బుజ్జాయి<br>మిర్చీ<br>తాత | బజ్జీలు | తిన్నది<br>చేసింది<br>తిన్నాడు<br>కమ్మగా ఉన్నాయి |


## IV సృజనాత్మకత

అ) కింది బొమ్మను చూసి కథ చెప్పండి.



SCERT TELANGANA

# 5. చెట్టు ( ట - ్ట )



గట్టు మీద చెట్టు

చెట్టు మీద కాకి

కాకి పెట్టె గుడ్లు

చెట్టు కింద పుట్ట

పుట్టలోన పాము

పాము మింగె గుడ్లు

తెలివి తోడ కాకి

పాము పనిని పట్టె

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి



అ) పాఠంలోని గేయాన్ని పాడండి. కథను సొంతమాటల్లో చెప్పండి.

ఆ) చెట్టు మీద ఉండే కొన్ని పక్షుల పేర్లు చెప్పండి.

## II చదువండి



అ) కింది వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) పుట్టలోన పాము

2) చెట్టు మీద కాకి

3) పాము మింగె గుడ్లు

ఆ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తించండి. వాటిని స్పష్టంగా పలుకండి.

| | | |
|---|---|---|
| అటక - అట్ట | చిటారు - చుట్టాలు | పటిక - పట్టిక |
| కుటీరం - పట్టీలు | చూచుట - చుట్టుట | ఒంటె - పెట్టె |

ఇ) కింది పదాలను ధారాళంగా చదువండి. పట్టికలో పూరించండి.

| | | | | |
|---|---|---|---|---|
| పుట్ట | చెట్టా | మట్టి | పట్టు | పెట్టె |
| బుట్ట | చుట్టం | నష్టం | పట్టీలు | దుష్టుడు |
| పొట్టేలు | పొట్టోడు | కనిష్టం | కష్టం | నష్టం |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) కింది పట్టికను పూరించండి.

| ' ట ' కు ' ట ' ఒత్తు వచ్చే పదాలు | ఇతర అక్షరానికి ' ట ' ఒత్తు వచ్చే పదాలు |
|---|---|
| | |

# III రాయండి



అ) కింది ' ట ' గుణింతానికి ' ట ' ఒత్తు పెట్టి రాయండి.

| ట | టా | టి | టీ | టు | టూ | టె | టే | టై | టొ | టో | టౌ | టం | టః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ట్ట | ట్టా | | | | | | | | | | | | |

ఆ) కింది పదాలను ఉపయోగించి ఇచ్చిన వాక్యాలను ప్రశ్నల రూపంలో రాయండి.

1) కమల పట్టుచీర కట్టింది.

ప్ర : ______________________

2) గట్టు మీద పుట్ట ఉన్నది.

ప్ర : ______________________

3) తాత మట్టి పిసుకుతున్నాడు.

ప్ర : ______________________

SCERT TELANGANA

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఇ) కింది పట్టికలోని పదాల ఆధారంగా మూడు వాక్యాలను రాయండి.

| | |
|---|---|
| పాము | గుడ్డు |
| పెట్టింది | కాకి |
| తిన్నది | పనిని పట్టింది |

## IV సృజనాత్మకత




అ) మీకు నచ్చిన ఒక చెట్టు బొమ్మ గీయండి. రంగులు వేయండి.

SCERT TELANGANA



# 6. లడ్డు ( డ - ్డ )



తీయనైన లడ్డు - తేనె నువ్వుల లడ్డు

భలే భలే లడ్డు - బాలాపూర్ లడ్డు

జాతరలో లడ్డు - నోరూరే లడ్డు

పసందైన లడ్డు - పంచుదాం లడ్డు

SCERT TELANGANA

# I వినండి – మాట్లాడండి



అ) పాఠంలోని గేయాన్ని పాడండి. అభినయించండి.

ఆ) మీకు ఏఏ తీపి పదార్థాలంటే ఇష్టమో చెప్పండి.

# II చదువండి



అ) పాఠంలో ‘ డ్డ ’ ఒత్తు వచ్చిన పదం కింద గీత గీయండి.

ఆ) కింది వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) పంచుదాం లడ్డు

2) జాతరలో లడ్డు

3) తేనె నువ్వుల లడ్డు

ఇ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తించండి. వాటిని స్పష్టంగా పలుకండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| గడ | – | గడ్డ | చూడు | – | గుడ్డు |
| గడి | – | గడ్డి | గుడి | – | గుడ్డి |

ఈ) కింది పదాలను ధారాళంగా చదువండి. పట్టికలో పూరించండి. ‘ ్డ ’ ఒత్తు అక్షరం కింద గీత గీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| బిడ్డ | గడ్డి | తెడ్డు | దుడ్డె | గడ్డం |
| అడ్డా | గొడ్డలి | కడ్డీలు | బుడ్డోడు | విడ్డూరము |

SCERT TELANGANA

ఉ) కింది వాక్యాలను చదువండి. వీటిలో ' ్డ ' ఒత్తు పదాన్ని (    ) లో రాయండి.

1) రంగడు చెడ్డీ వేసుకున్నాడు. (    )

2) పిల్లలకు కబడ్డీ అంటే ఇష్టం. (    )

3) ఆవు గడ్డి మేసింది. (    )

4) వేంకటేశం గొడ్డలితో కట్టెలు కొట్టాడు. (    )

5) కూలీలకు తట్టలు, పారలు, గడ్డపారలు అవసరం. (    )

ఊ) కింది వానిలో సరైన పదాన్ని గుర్తించి ఖాళీలో రాయండి.


1) గుడు  గుడ్డు  ______

2) బిడ్డ  బిడ్డి  ______

3) కడి  కడ్డీ  ______

4) వడ్డన  వడన  ______

# III రాయండి



అ) కింది ' డ ' గుణింతానికి ' ్డ ' ఒత్తు పెట్టి రాయండి.

| డ | డా | డి | డీ | డు | డూ | డె | డే | డై | డొ | డో | డౌ | డం | డః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| డ్డ | డ్డా | | | | | | | | | | | | |

ఆ) మీకు తెలిసిన కొన్ని ' ్డ ' ఒత్తు పదాలు రాయండి.

______ ______ ______ ______ ______

SCERT TELANGANA

ఇ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1) ఆవు, గడ్డి ______________________________

______________________________________________

2) రాము, కబడ్డీ ______________________________

______________________________________________

3) నాన్న, గడ్డపార ______________________________

______________________________________________

4) అక్క, ఒడ్డాణము ______________________________

______________________________________________

## IV సృజనాత్మకత



అ) కింది గేయాన్ని పొడిగించండి.

గుండ్రం గుండ్రం
లడ్డు గుండ్రం
గుండ్రం గుండ్రం
చందమామ గుండ్రం

______________________________

______________________________

______________________________

______________________________


SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 7. అత్త ( త - ్త )



అత్త ఇంటికి వచ్చింది
అత్తరు బుడ్డీ తెచ్చింది
కొత్త గౌనుకు పూసింది
పాపకు అత్తరు నచ్చింది
అత్తకు ముద్దులు ఇచ్చింది

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) పాఠంలోని గేయాన్ని పాడండి.

ఆ) మీ అత్త గురించి చెప్పండి.

# II చదువండి

అ) కింది వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) అత్త ఇంటికి వచ్చింది

2) అత్తకు ముద్దులు ఇచ్చింది

3) కొత్త గౌనుకు పూసింది

ఆ) గేయంలో ‘ ్త ’ ఒత్తు పదాలను గుర్తించి ‘◯’ చుట్టండి.

ఇ) కింది పదాలను చదువండి. తేడాను గుర్తించి ఒత్తు ఉన్న పదానికి ‘◯’ ను ఒత్తులేని పదాలకు ‘▢’ ను చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| అత్త | తబల | కత్తి | నత్తి | తూము |
| పాత | కొత్త | బత్తాయి | చెత్త | తునికి |
| ఉత్తరం | సంత | మతాబులు | బంతి | కుత్తుక |

ఈ) కింది పదాలను చదువండి. ‘ ్త ’ ఒత్తు అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| అత్త | కత్తి | అత్తరు | పుత్తడి |
| కొత్త | సుత్తి | ఇత్తడి | బత్తాయి |
| గిత్త | పత్తి | ఉత్తరం | గుత్తులు |
| చెత్త | ఎత్తు | మెత్తగ | పుత్తూరు |
| నత్త | మత్తు | విత్తనం | వత్తులు |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఉ) కింది పదాలను చదువండి. ' ్త ' ఒత్తు అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| కర్త | భక్తి | వర్తకం | సమస్తం |
| వక్త | ముక్తి | నర్తన | సమాప్తం |
| బస్తా | భుక్తి | పుస్తకం | కస్తూరి |
| ఆస్తి | సూక్తి | సప్తమి | వస్తాదు |
| వార్త | గుర్తు | విముక్తి | నేస్తాలు |

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ఒత్తు చేర్చి రాయండి.

| త | తా | తి | తీ | తు | తూ | తె | తే | తై | తొ | తో | తౌ | తం | తః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| త్త | త్తా | | | | | | | | | | | | |

ఆ) కింది బొమ్మల పేర్లు చూడండి. రాయండి.



_______________ _______________ _______________ _______________ _______________

ఇ) కింది పట్టికలోని పదాలతో వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| అమ్మ | సూక్తులు | కుట్టాడు |
| రైతు | వంట | చదువుతున్నాడు |
| దర్జీ | విత్తనాలు | చేస్తున్నది |
| రవి | కొత్తబట్టలు | చల్లాడు |

SCERT TELANGANA

ఈ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలలో రాయండి.

1) పత్తి : ______________________

2) అత్తరు : ______________________

3) బత్తాయి : ______________________

4) ఇత్తడి : ______________________

## IV సృజనాత్మకత


అ) కింది బొమ్మను చూడండి. పాపతో అత్త ఏమి మాట్లాడుతున్నది? పాప ఏమంటున్నది? ఊహించి చెప్పండి.



SCERT TELANGANA

# 8. పెద్దల మాట ( ద - ్ద )





పెద్దల మాట - చద్ది మూట

కలహం వద్దు - చెలిమే ముద్దు

కోపం వద్దు - శాంతం ముద్దు

తప్పు చేయవద్దు - హద్దు మీర వద్దు

కండ బలం కన్నా - బుద్ధి బలం మిన్న

చెడు అనవద్దు, చెడు వినవద్దు, చెడు కనవద్దు

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి

అ) పెద్దల మాటలను చెప్పండి.

ఆ) మీకు తెలిసిన కొన్ని మంచి మాటలు చెప్పండి.

## II చదువండి

అ) కింది వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) కలహం వద్దు - చెలిమే ముద్దు

2) తప్పు చేయవద్దు - హద్దు మీర వద్దు

3) చెడు అనవద్దు, చెడు వినవద్దు, చెడు కనవద్దు

ఆ) పాఠంలో ' ౖద ' ఒత్తు పదాలను గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది పదాలను చదువండి. తేడాను గుర్తించి ఒత్తు ఉన్న పదానికి '◯' ను ఒత్తులేని పదాలకి '▭' ను చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| పెద్ద | పేద | చద్ది | పంది |
| దుంప | ఎద్దు | బొద్దు | సందు |
| అందం | అద్దం | దుద్దులు | అందెలు |

ఈ) కింది పదాలను చదువండి. ' ౖద ' ఒత్తు అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| ముద్ద | పెద్ద | ఎద్దు | హద్దు |
| పద్దు | మిద్దె | వద్దు | రద్ది |
| అద్దం | మద్దెల | కొద్దిగ | పొద్దున |
| నిద్దుర | ఉద్దెర | దిద్దుబాటు | చద్దిముద్ద |
| కొలబద్ద | బద్దకం | మొద్దు నిద్దర | అద్దకం |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

ఉ) కింది పదాలను చదువండి. ' ్ద ' ఒత్తు అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| ఉర్దూ | శబ్దం | నిర్దయ | మర్దన |
| సర్ది | లబ్దం | శార్దూలం | చతుర్దశి |
| దశాబ్దం | వాగ్దానం | శతాబ్దం | దుర్దినం |

# III రాయండి



అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ఒత్తు చేర్చి రాయండి.

| ద | దా | ది | దీ | దు | దూ | దె | దే | దై | దొ | దో | దౌ | దం | దః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ద్ద | | | | | | | | | | | | | |

ఆ) కింది వాటిని చదువండి. వాక్యంలోని బొమ్మలకు బదులు వాటి పేర్లు చేర్చి వాక్యాలు రాయండి.

1) పాప  లో చూసుకుంటుంది.

______________________________

2) నాగలికి  లు కడతారు.

______________________________

3)  రాకుండా చూడాలి.

______________________________

4)  ఆకాశంలో ఎగురుతుంది.

______________________________

SCERT TELANGANA

ఇ) గళ్ళలోని అక్షరాలతో పదాలను రాయండి.

| | | |
|---|---|---|
| ఎ | గ | ద్దె |
| ద్దు | ద్ద | మి |
| ద్దం | అ | పె |

____________

____________

____________

____________

____________

ఈ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1) అద్దం : ____________________

2) సుద్దముక్క : ____________________

3) పెద్దలు : ____________________

4) పొద్దున : ____________________

## IV సృజనాత్మకత






పై బొమ్మలోని పిల్లలు ఏం మాట్లాడుతున్నారో ఊహించి చెప్పండి.

SCERT TELANGANA



# 9. ఉన్న ఊరు ( న - ్న )



ఉన్న ఊరు కన్న
మిన్న ఏది లేదు
కన్నతల్లి కన్న
వేరు దైవము లేదు
ఉన్న ఊరే మనకు
ఎన్న స్వర్గమ్ము
కన్నతల్లే మనకు
కల్పవృక్షమ్ము

# I వినండి - మాట్లాడండి



అ) పాఠంలోని గేయాన్ని పాడండి. అభినయించండి.

ఆ) మీ ఊరి గురించి చెప్పండి.

# II చదువండి



అ) కింది వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) కన్నతల్లి కన్న వేరు దైవము లేదు

2) కన్నతల్లే మనకు కల్పవృక్షమ్ము

ఆ) కింది పదాలను చదువండి. తేడాను గుర్తించి ఒత్తు ఉన్న పదానికి '○' ను ఒత్తులేని పదాలకి '□' ను చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అన్నం | బోనం | వెన్న | పన్నీరు | వెల | ఆన |
| జొన్న | సొన | నాగలి | పన్ను | మన్నెం | సున్నం |
| గానుగ | జున్ను | నీరు | నునుపు | నేల | గన్నేరు |

ఇ) కింది పదాలను చదువండి. ' ్న ' ఒత్తు అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| అన్న | జొన్న | పిన్ని | కన్ను |
| పన్ను | జున్ను | వెన్ను | వన్నె |
| అన్నం | పున్నమి | చిన్నారి | కన్నీరు |
| పన్నీరు | పిన్నీసు | చెన్నూరు | మున్నూరు |
| వెన్నెల | గన్నేరు | చిన్నోడు | వెన్నెల |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) కింది పదాలను చదువండి. ‘ ్న ’ ఒత్తు అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| అగ్ని | గిర్ని | రాట్నం | చిహ్నం |
| స్నేహం | కట్నం | రత్నం | లగ్నం |
| పట్నం | కర్నూలు | పల్నాడు | తార్నాక |
| లక్నవరం | ఆగ్నేయం | విఘ్నేషుడు | చిమ్ని |

## III రాయండి



అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ఒత్తు చేర్చి రాయండి.

| న | నా | ని | నీ | ను | నూ | నె | నే | నై | నొ | నో | నౌ | నం | నః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| న్న | | | | | | | | | | | | | |

ఆ) కింది పదాలలో గీత గీసిన అక్షరానికి ఉండవలసిన ఒత్తును చేర్చి పదం తిరిగి రాయండి.

1) పునమి – ________________

2) వెన దొంగ – ________________


3) జొన చేను – ________________

4) కన తల్లి – ________________

5) అనయ్య – ________________

SCERT TELANGANA

ఇ) కింది అక్షరాలతో పదాలు రాయండి.




______________________

______________________

______________________

______________________

______________________

______________________

ఈ) కన్నతల్లి గురించి సొంతమాటల్లో రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

## IV సృజనాత్మకత



అ) కింది గేయాన్ని పొడిగించండి.

ఊరు అంటే నా కిష్టం

ఏరు అంటే నా కిష్టం

______________ నా కిష్టం

______________

______________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 10. ఒప్పు ( ప - ్ప )

ఇంటికి కప్పు


కాలికి చెప్పు

పాటకు డప్పు

పప్పుకు ఉప్పు

అన్నంలో పప్పు

ఉంటేనే ఒప్పు



# I వినండి - మాట్లాడండి



అ) పాఠంలోని గేయాన్ని పాడండి, అభినయించండి.

ఆ) అందరు పాటించాల్సిన విషయాలేవో చెప్పండి.

# II చదువండి



అ) కింది వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) ఇంటికి కప్పు

2) కాలికి చెప్పు

3) పాటకు డప్పు

ఆ) గేయంలో ' ్ప ' ఒత్తు పదాలను గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది పదాలను చదువండి. ఒత్తు ఉన్న పదానికి '◯' ను ఒత్తులేని పదాలకి '▭' ను చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| ఆనప | కప్ప | చెప్పు | పాప |
| అప్పు | పురుగు | కప్పు | పాచిక |
| అప్పడం | ఆపడం | ఒప్పు | పిలక |

ఈ) కింది ద్విత్వాక్షర పదాలను చదువండి.

| | | | |
|---|---|---|---|
| తప్పు | ఉప్పు | ముప్పు | దుప్పి |
| డప్పు | నిప్పు | పప్పు | కుప్ప |
| తప్పెట | ఉప్పొడి | చెప్పులు | తిప్పలు |
| ఉప్పాడ | చప్పుడు | అప్పుడప్పుడు | మట్టికుప్ప |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

ఉ) కింది సంయుక్తాక్షర పదాలను చదువండి.

| | | | |
|---|---|---|---|
| ఓర్పు | నేర్పు | శిల్పి | దర్పం |
| శిల్పం | సర్పం | తోడ్పాటు | ఓదార్పు |
| అర్పించు | తర్పణం | కల్పితం | వాక్పటిమ |


## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ఒత్తు చేర్చి రాయండి.

| ప | పా | పి | పీ | పు | పూ | పె | పే | పై | పొ | పో | పౌ | పం | పః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్ప | | | | | | | | | | | | | |

ఆ) కింది బొమ్మల పేర్లు రాయండి.










SCERT TELANGANA

ఇ) కింది అక్షరాలతో పదాలను రాయండి.




______________

______________

______________

______________

______________

______________

______________

ఈ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1) సర్పం : ______________

2) అప్పు : ______________

3) తప్పు : ______________

4) డప్పు : ______________

## IV సృజనాత్మకత




అ) "ఏది తప్పు? ఏది ఒప్పు?" అనే విషయంపై ఇద్దరి మిత్రుల మధ్య సంభాషణ రాయండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 11. కొబ్బరి కాయ ( బ - ్బ )




సుబ్బయ్య చాలా పిసినారి. కొబ్బరికాయలు కావాలని కొబ్బరితోటకు వెళ్ళాడు. తోటమాలితో కొబ్బరికాయ ఎంతని అడిగాడు. తోటమాలి కొబ్బరికాయకు 30 రూపాయలు అన్నాడు. సుబ్బయ్య ఐదు రూపాయలకు ఇమ్మన్నాడు. ఐతే చెట్టు ఎక్కి కోసుకోమన్నాడు తోటమాలి. చెట్టు ఎక్కి కోసుకుంటే తక్కువకు వస్తుందని సుబ్బయ్య వెంటనే కొబ్బరిచెట్టు ఎక్కాడు. కొబ్బరికాయ పట్టుకొన్నాడు. దబ్బున జారిపడ్డాడు.

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి



అ) కథను సొంతమాటల్లో చెప్పండి.

ఆ) కథలో సుబ్బయ్య కొబ్బరికాయను తక్కువకు ఇమ్మని అడిగాడు కదా! దీనినే బేరం చేయడం అంటారు. బేరం చేయడాన్ని మీరు ఎప్పుడైనా చూశారా? ఎక్కడ?

## II చదువండి



అ) కింది వాక్యాలు పాఠంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) కొబ్బరితోటకు వెళ్ళాడు.

2) కొబ్బరిచెట్టు ఎక్కాడు.

3) సుబ్బయ్య చాలా పిసినారి.

4) దబ్బున జారిపడ్డాడు.

ఆ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలోని తేడాను గుర్తిస్తూ చదువండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| డాబు | - | సబ్బు | ఊబి | - | గబ్బిలం |
| బండ | - | రుబ్బడం | బాబాయి | - | అబ్బాయి |

ఇ) కింది పదాలను చదువండి. ' బ ' ఒత్తు ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| జబ్బు | దుబ్బ | అబ్బో! | బొబ్బ |
| అబ్బాయి | రబ్బరు | నిచ్చెన | పచ్చడి |
| ఉబ్బసం | మురబ్బ | ఇబ్బంది | మజ్జిగ |
| బెబ్బులి | రిబ్బను | సిబ్బంది | తబ్బిబ్బు |
| అబ్బురము | నిబ్బరము | వడదెబ్బలు | గబ్బిలం |

SCERT TELANGANA

ఈ) ఇప్పటి వరకు ' బ ' కు ' ౖబ ' ఒత్తు వచ్చిన పదాలు చదివారు కదా! ఇప్పుడు ' ౖబ ' ఒత్తు వేరే అక్షరాలకు వచ్చిన పదాలు చదువండి.

| | | | |
|---|---|---|---|
| వాగ్బాణం | బీర్బల్ | దర్బారు | నిర్భీతి |
| నిర్భయ | అక్బర్ | అర్భకుడు | మల్బరీ |

ఉ) కింది ఖాళీలలో సరైన పదం రాయండి.

( మజ్జిగ, వడదెబ్బ, మబ్బులు, కొబ్బరి )

1) __________ తాగితే శరీరానికి చాలా మంచిది.

2) ఆకాశంలో __________ ఉంటాయి.

3) ఎండాకాలం ఎండలో తిరిగితే __________ కొడుతుంది.

4) __________ పచ్చడి రుచిగా ఉంటుంది.

# III రాయండి



అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ఒత్తు చేర్చి రాయండి.

| బ | బా | బి | బీ | బు | బూ | బె | బే | బై | బొ | బో | బౌ | బం | బః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| బ్బ | | | | | | | | | | | | | |

ఆ) కింది బొమ్మల పేర్లు చూడండి. రాయండి.










__________ __________ __________ __________

SCERT TELANGANA

ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| గ | జ | గ్గ | ది |
| మ | బ్బు | డ | బ్బు |
| వే | రు | రి | దె |
| ప | పై | స | లు |

ఉదా: రుబ్బు ______ ______

______ ______

______ ______

______ ______

______ ______

ఈ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1) కొబ్బరి : ______

2) సబ్బు : ______

3) డబ్బు : ______

## IV సృజనాత్మకత




అ) సుబ్బయ్య కొబ్బరి చెట్టు పై నుండి జారిపడిన తర్వాత సుబ్బయ్యకు, తోటమాలికి మధ్య జరిగిన సంభాషణను ఊహించి చెప్పండి.

SCERT TELANGANA

# 12. గుమ్మడి ( మ - ్మ )

గుమ్మడమ్మ గుమ్మడి
ఆకులు వేసింది గుమ్మడి
తీగలు పాకింది గుమ్మడి
మొగ్గ తొడిగింది గుమ్మడి
పిందె వేసింది గుమ్మడి
కాయ కాసింది గుమ్మడి
పండు పండింది గుమ్మడి



SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) పాఠంలో గేయాన్ని రాగంతో పాడండి.

ఆ) గుమ్మడి కాయతో ఏమేం చేస్తారు? దానిని ఎన్ని రకాలుగా ఉపయోగిస్తారు?

# II చదువండి

అ) గేయంలో "గుమ్మడి" పదాన్ని గుర్తించి దానికి '◯' చుట్టండి.

ఆ) చివరి అక్షరం ' డి ' ఉన్న పదాలను గేయంలో గుర్తించి కింద రాయండి. చదువండి.

__________ __________ __________

__________ __________ __________

ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తిస్తూ చదువండి.

| | | |
|---|---|---|
| ఉమ - అమ్మ | నవమి - తొమ్మిది | మెడ - తుమ్మెద |
| మిరప - తిమ్మిరి | తూము - తుమ్ము | నోము - కొమ్ము |

ఈ) కింది పదాలు, వాక్యాలను తప్పులు లేకుండా చదువండి. ' ్మ ' ఒత్తు ఉన్న అక్షరాలకు '☐' గీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| దమ్ము | దుమ్ము | గుమ్మి | బొమ్మ | కొమ్మ |
| కమ్మ | కమ్మీ | రమ్ము | రెమ్మ | సమ్మె |
| సొమ్ము | అమ్ముట | నెమ్మది | కుమ్మరి | నమ్మకం |
| సమ్మెట | గుమ్మం | తమ్ముడు | సమ్మేళనం | అసమ్మతి |

అమ్మ తమ్మునికి అన్నం పెట్టింది.

అక్క బొమ్మలతో ఆడుకున్నది.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

ఉ) ఇప్పటి వరకు ' మ ' కు ' ్మ ' ఒత్తు ఉన్న పదాలు చదివారు కదా! ఇప్పుడు ' ్మ ' ఒత్తు ఇతర హల్లులకు చేర్చినప్పుడు ఏర్పడే పదాలు చదవండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఉప్మా | పద్మ | రశ్మి | స్మిత | జన్మ |
| రుగ్మత | యుగ్మం | స్మరణ | ధర్మం | ఊర్మిళ |
| మర్మం | భస్మం | జర్మని | నిర్మల | కూర్మం |
| నిర్మాత | కాశ్మీరు | వాల్మీకి | విస్మయం | చర్మం |
| ఉన్మాదం | నిర్మాణం | శ్మశానం | చార్మినారు | ఆత్మీయత |
| సన్మార్గం | ఆకస్మికం | మన్మథుడు | గరుత్మంతుడు | స్మారకం |

## III రాయండి



అ) కింది గుణింతాన్ని చదవండి. కింది గడిలో ఒత్తు చేర్చి రాయండి. పలుకండి.


| మ | మా | మి | మీ | ము | మూ | మె | మే | మై | మొ | మో | మౌ | మం | మః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మ్మ | మ్మా | | | | | | | | | | | | |

ఆ) మీకు తెలిసిన కొన్ని ' ్మ ' ఒత్తు ఉన్న పదాలను రాయండి.

______ ______ ______ ______

______ ______ ______ ______

ఇ) కింది బొమ్మల పేర్లు రాయండి.

______ ______ ______ ______

SCERT TELANGANA

### ఈ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1) అమ్మమ్మ – కథలు : ______________________

______________________

2) తమ్ముడు – బొమ్మ : ______________________

______________________

3) కుండలు – కుమ్మరి : ______________________

______________________

4) తుమ్మెద – అమ్మాయి : ______________________

______________________

## IV సృజనాత్మకత



### అ) మీ గురించి మీరు పరిచయం చేసుకోండి.

నా పేరు ______________________

మా అమ్మ పేరు ______________________

మా నాన్న పేరు ______________________

నేను ____________ తరగతి చదువుతున్నాను.

నాకు ______________________ కాయ కూర అంటే చాలా ఇష్టం.

నాకు ____________ రంగు, ____________ ఆట, ____________ పువ్వు, ____________ పండు అంటే చాలా ఇష్టం. ఇంకా ____________

______________________

SCERT TELANGANA

# 13. కొయ్యబొమ్మ ( య - ్య )

కొయ్యబొమ్మ కొయ్యబొమ్మ ఆడవేమిటి?


పాటలెన్ని చెప్పినా పాడవేమిటి?

కొయ్యబొమ్మ కొయ్యబొమ్మ తాగవేమిటి?

అమ్మ ఇచ్చు జున్నుపాలు తాగవేమిటి?

కొయ్యబొమ్మ కొయ్యబొమ్మ తినవు ఎందుకు?

అయ్యతెచ్చిన మిఠాయిలు తినవు ఎందుకు?



# I వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయం చేయండి.

ఆ) పాప కొయ్యబొమ్మకు పాట పాడమంటే పాడలేదు కదా! మిమ్మల్ని ఎవరైనా అడుగుతే మీరు పాడుతారా? మీ కిష్టమైన పాట పాడండి.

# II చదువండి

అ) పాఠంలో య - ( ్య ) ఒత్తు గల అక్షరాలకు '◯' చుట్టండి.

ఆ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తించండి. వాటిని స్పష్టంగా పలుకండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కొయ్య | - | ఊయల | రాయి | - | పొయ్యి |
| యాదవులు | - | వయ్యారి | చేయి | - | నెయ్యి |

ఇ) కింది పదాలను చదువండి. ' ్య ' ఒత్తు అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| పెయ్యి | వెయ్యి | గొయ్యి | నుయ్యి |
| రొయ్య | నెయ్యి | చెయ్యి | సేద్యం |
| నాట్యం | పుష్యం | హాస్యం | సత్యం |
| సయ్యాట | గయ్యాళి | ఆరోగ్యం | వ్యాపారం |

రంగయ్య వ్యాపారం చేస్తాడు.

రమణి రొయ్యల పులుసు చేసింది.

విద్యాలయంలో పిల్లలు నాట్యాన్ని అభ్యాసం చేసారు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

ఈ) కింది వాక్యాలలో సరైన పదాన్ని ఉంచి రాయండి. చదువండి.

( ఉయ్యాల, నెయ్యి, బియ్యం, రొయ్య )

1) అన్నం వండడానికి __________ కావాలి.

2) అవ్వ నాకు __________ ల కూర కలిపి అన్నం పెట్టింది.

3) మిఠాయిల తయారీలో __________ వాడుతారు.

4) __________ లో పాప పడుకున్నది.

## III రాయండి



అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో య - ( ్య ) ఒత్తు చేర్చి రాయండి. చదువండి.

| య | యా | యి | యీ | యు | యూ | యె | యే | యై | యొ | యో | యౌ | యం | యః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| య్య | | | | | | | | | | | | | |

ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలను రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| బి | చె | నె | పో | సౌ |
| ధా | వి | న్యం | పు | భా |
| య్యి | నా | య్యం | క | గ్యం |
| ను | ట్యం | నె | ష్యం | రో |
| కొ | అ | వె | య్య | ఆ |

__________ __________

__________ __________

__________ __________

__________ __________

__________ __________

__________ __________



SCERT TELANGANA

ఇ) కింది పదాలను జతపరచండి. వాటిని ఉపయోగించి వాక్యాలను రాయండి.

| | |
|---|---|
| ఆరోగ్యం | నాగలి |
| బియ్య | నాట్యం |
| కొయ్య | మహాభాగ్యం |
| అయ్య | అన్నం |
| నెమలి | బొమ్మ |

ఉదా: ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు చెప్పారు.

# IV సృజనాత్మకత


అ) కింది బొమ్మను చూడండి. కొయ్య బొమ్మతో పిల్లలు ఏమి మాట్లాడుతున్నారో ఊహించి చెప్పండి.



SCERT TELANGANA

# 14.  గొర్రె ( ర - ్ర )

పొట్టేలు కన్న తల్లి గొర్రె గొర్రె
దున్నపోతు కన్నతల్లి బర్రె బర్రె
ఉమ్మెత్తకాయ తింటే వెర్రె వెర్రె
బట్టమీద కాకిరెట్ట కర్రె కర్రె
మిరపకాయ కొరికితే చుర్రె చుర్రె
బురదలోన కాలువేస్తే పుర్రె పుర్రె
ముందుపళ్ళు ఊడిపోతే తొర్రె తొర్రె
తొర్రి నోట్లో జావపోస్తే జుర్రె జుర్రె



CERT TELANGANA

## I వినండి - మాట్లాడండి



అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయం చేయండి.

ఆ) వర్షం వస్తే బురదగా ఉంటుంది. నీవెప్పుడైనా బురదలో నడిచావా? అప్పుడు నీకేమనిపించింది?

## II చదువండి



అ) పాఠంలో “గొర్రె గొర్రె, బర్రె బర్రె” వంటి ప్రాసపదాలు ఉన్నాయి. వాటిని గుర్తించి వాటి కింద గీత గీయండి.

ఆ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలోని తేడాను గుర్తిస్తూ చదువండి.

ఊరు - జుర్రు కరం - కర్ర వరి - మర్రి

ఇ) కింది పదాలను చదువండి. ‘ ర ’ ఒత్తు ( ్ర ) గల అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| తొర్ర | తొర్రి | కిర్రు | బర్రె |
| జుర్రు | గుర్రం | తండ్రి | అగ్రం |
| వజ్రం | చిత్రం | బక్రీద్ | వడ్రంగి |
| చక్రం | భద్రం | విగ్రహం | బుర్రకథ |
| కుర్రవాడు | ఎర్ర గులాబి | చిర్రగోనె | ప్రపంచం |

రాజు కర్రతో పామును కొట్టాడు.

తల్లిదండ్రులు దైవంతో సమానం.

గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసారు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) బొమ్మకు సంబంధించిన పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.



వక్రం      క్రమం      చక్రం



వజ్రం      వడ్రంగి      ప్రజలు



క్రమం      ఐస్‌క్రీం      వక్రం

## III రాయండి



అ) కింది గుణింతాన్ని చదవండి. కింది గడిలో ' ర ' ఒత్తు ( ్ర ) చేర్చి రాయండి. చదవండి.

| ర | రా | రి | రీ | రు | రూ | రె | రే | రై | రొ | రో | రౌ | రం | రః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ర్ర | | | | | | | | | | | | | |

ఆ) కింది పదాలలో సరైన అక్షరానికి ఒత్తు చేర్చి రాయండి. చదవండి.

కరం ________      తొరం ________

బురం ________      జెరి ________

మరి ________      గురం ________

ఎరని ________      బురకథ ________

SCERT TELANGANA

ఇ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1) కర్ర : ______________________________

2) మొహర్రం : ______________________________

3) చంద్రుడు : ______________________________

4) విచిత్రం : ______________________________

## IV సృజనాత్మకత



అ) కింది గేయాన్ని పొడిగించండి.

మందారం ఎర్రన

మల్లెపూలు ____________

బంతిపూలు ____________

____________

____________

____________








SCERT TELANGANA



# 15. పిల్లలం ( ల - ్ల )



పిల్లలం! మేం పిల్లలం!
తొలకరి చిరుజల్లులం
పిల్లలం! మేం పిల్లలం!
రంగుల హరివిల్లులం
పిల్లలం! మేం పిల్లలం!
చల్లని జాబిల్లులం
పిల్లలం! మేం పిల్లలం!
విరిసిన మరుమల్లెలం!

# I వినండి - మాట్లాడండి



అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయం చేయండి.

ఆ) మీరు ఆడుకునే ఆటల పేర్లు చెప్పండి. మీ కిష్టమైన ఆట గురించి చెప్పండి.

# II చదువండి



అ) పాఠంలో ' ్ల ' ఒత్తు గల అక్షరాలకు '◯' చుట్టండి.

ఆ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలోని తేడాను గుర్తిస్తూ చదువండి.

కల - కల్ల     లాలి - కల్లాపి     ఉలి - తల్లి

ఇ) కింది పదాలను చదువండి. ల - ఒత్తు ( ్ల ) గల అక్షరాల కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| కల్ల | జిల్లా | చెట్లు | విల్లు |
| జల్లు | వడ్లు | బల్లి | పల్లీలు |
| ఇల్లాలు | ఇగ్లూలు | జల్లెడ | ఇడ్లీలు |
| ఎల్లోరా | చల్లూరు | చిల్లర | ముల్లంగి |
| పల్లేరు | కల్లోలం | ఉల్లిగడ్డ | వెల్లుల్లి |

గోడ మీద బల్లి ఉంది.

మల్లెపూలతో దండ గుచ్చి దేవునికి వేసాము.

మనం రోజూ చెట్లకు నీరు పోయాలి.

SCERT TELANGANA

ఈ) ఖాళీలలో సరైన పదాన్ని రాయండి.

1) అమ్మను ______________ అంటారు. (కన్నతల్లి, చిన్నతల్లి)

2) ______________ వాసన ఘాటుగా ఉంటుంది. (ఉల్లిగడ్డ, ముల్లంగిగడ్డ)

3) మల్లెపూలు ______________ ఉంటాయి. (ఎర్రగా, తెల్లగా)

4) రోజూ ఇంటి ముందు ______________ చల్లుతారు. (కల్లాపి, పాలు)

5) ______________ మ్యావ్! మ్యావ్! అంటుంది. (బల్లి, పిల్లి)

## III రాయండి


అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ల ' ఒత్తు ( ్ల ) చేర్చి రాయండి. చదువండి.

| ల | లా | లి | లీ | లు | లూ | లె | లే | లై | లొ | లో | లౌ | లం | లః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ల్ల | | | | | | | | | | | | | |

ఆ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి. వాటితో వాక్యాలను రాయండి.

1)  : ______________________

______________________

2)  : ______________________


______________________



SCERT TELANGANA

# IV సృజనాత్మకత

అ) చిత్రాన్ని చూసి కథ చెప్పండి. రాయండి.





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA



# 16. దువ్వెన ( వ -్వ )

అవ్వ దువ్వెన తెచ్చింది


పాపను చెంతకు పిలిచింది

నవ్వుతు తలను దువ్వింది

పువ్వులు తలలో పెట్టింది

రవ్వల హారం మెడలో వేసి

మువ్వలు కాళ్ళకు కట్టింది



SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయం చేయండి.

ఆ) గేయంలో పాపలాగ మీరెప్పుడైనా తయారయ్యారా? ఎప్పుడు తయారయ్యారో చెప్పండి.

# II చదువండి

అ) పాఠంలో ' ్వ ' ఒత్తు గల అక్షరాలకు '◯' చుట్టండి.

ఆ) 'తీసింది, పిలిచింది' ..... వంటి ప్రాసపదాలు గేయంలో ఉన్నాయి. పాఠం చదివి వాటి కింద గీత గీయండి.

ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తిస్తూ చదువండి.

| | | | |
|---|---|---|---|
| అవ | - అవ్వ | కోవెల | - దువ్వెన |
| వంక | - కవ్వం | ఆవు | - నవ్వు |

ఈ) కింది పదాలను చదువండి. ' వ ' ఒత్తు ( ్వ ) గల అక్షరాల కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| రవ్వ | జువ్వి | చువ్వ | కొవ్వు |
| తొవ్వ | జ్వరం | ఐత్వం | స్వరం |
| పక్వం | సర్వం | ద్వారం | అశ్వం |
| పర్వతం | మువ్వలు | పట్వారి | దువ్వెన |
| గవ్వలు | సవ్వడి | నువ్వులు | అన్వేషణ |

SCERT TELANGANA


# III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ‘ వ ’ ( ్వ ) చేర్చి ఒత్తు రాయండి.. చదువండి.

| వ | వా | వి | వీ | వు | వూ | వె | వే | వై | వొ | వో | వౌ | వం | వః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| వ్వ | | | | | | | | | | | | | |

ఆ) ‘ ్వ ’ ఒత్తు గల పదాలను కొన్నింటిని రాయండి.

ఇ) కింది వలయంలోని అక్షరాలను ఉపయోగించి పదాలు రాయండి.




SCERT TELANGANA

**ఈ) కింది వాటిలో పదాల వరుసను సరిచేసి వాక్యాలు రాయండి.**

1) అనిత లెక్కపెట్టింది గవ్వలు.

______________________________

2) తల కావాలి దువ్వెన దువ్వుకోవడానికి.

______________________________

3) మువ్వలు పాప కాలుకు ఉన్నవి.

______________________________

4) పైన చెట్టు ఉన్నది గువ్వల జంట.

______________________________

## IV సృజనాత్మకత



**అ) బొమ్మను చూడండి. తాత, బాలుడు ఏమి మాట్లాడుతున్నారో ఊహించి రాయండి.**



తాత : ____________________

బాలుడు : ____________________

తాత : ____________________

బాలుడు : ____________________

తాత : ____________________

బాలుడు : ____________________

తాత : ____________________




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

# 17. ధనుస్సు ( స - ్స )

జనకుని ఇంట్లో శివధనుస్సు ఉన్నది. ఈ ధనుస్సును విరిచిన వారికే సీతతో వివాహం అని తెలిసింది. ఎందరో రాజులు వచ్చారు. శివధనుస్సును ఎత్తలేకపోయారు, ఉస్సురుమన్నారు. శ్రీరాముడు శివధనుస్సును ఎక్కుపెట్టాడు. ఆ ధనుస్సు ఫెళఫెళా విరిగింది. సీత మనస్సు ఉప్పొంగింది. సీతారాముల వివాహం జరిగింది.



SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి



అ) కథను సొంతమాటల్లో చెప్పండి.

ఆ) శ్రీరాముడి గురించి మీకు తెలిసింది చెప్పండి.

# II చదువండి



అ) కింది వాక్యాలు పాఠంలో ఎక్కడున్నాయో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి.

1) శ్రీరాముడు శివధనుస్సును ఎక్కుపెట్టాడు.

2) సీత మనస్సు ఉప్పొంగింది.

3) జనకుని ఇంట్లో శివధనుస్సు ఉన్నది.

4) సీతారాముల వివాహం జరిగింది.

ఆ) కింది పదాలను, చదువండి. ' ్స ' ఒత్తు అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| లెస్స | మనస్సు | ధనుస్సు | తపస్సు |
| సదస్సు | మేధస్సు | తేజస్సు | ఉషస్సు |
| ఛందస్సు | చికిత్స | జుగుప్స | పర్సు |
| ఈప్స | అప్సరస | భీభత్సం | ఈప్సితం |
| ఉత్సవం | ఉత్సాహం | సంవత్సరం | గూడ్సుబండి |

ఆకాశంలో ఇంద్రధనుస్సు కనిపించింది.

గాయానికి వైద్యుడు చికిత్స చేసాడు.

పిల్లలు ఉత్సాహంగా ఆటలు ఆడుకున్నారు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఇ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాలను స్పష్టంగా పలుకండి. వాటికి ఏ ఒత్తులు ఉన్నవో చెప్పండి.

| | | | |
|---|---|---|---|
| నిశ్శేషం | నిశ్శంక | దుశ్శాసనుడు | తేజశ్శాలి |
| నిశ్శబ్దం | మనశ్శాంతి | దుశ్శకునం | మనశ్శక్తి |
| ఆదర్శం | పరామర్శ | దర్శకుడు | నిదర్శనం |
| దర్శనం | ప్రదర్శన | దూరదర్శిని | స్పర్శ |
| అర్హత | వర్షం | కర్షకుడు | హర్షం |
| శీర్షం | ఆకర్షణ | వికర్షణ | ఘర్షణ |
| మహర్షి | హర్షిత | గైర్హాజరు | క్షమార్హం |

ఈ) కింది పదాలను జతపరిచి వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| బస్సుటైరులో | డబ్బులున్నాయి | పర్సులో డబ్బులు ఉన్నాయి. |
| పర్సులో | గాలితుస్సుమన్నది | |
| శిరస్సుపై | కమలాలున్నవి | |
| సరస్సులో | టోపి ఉన్నది | |
| లస్సీ | బుస్సుమన్నది | |
| పాము | చల్లగా ఉన్నది | |

## III రాయండి



అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో స - ( ్స ) ఒత్తు చేర్చి రాయండి. చదువండి.

| స | సా | సి | సీ | సు | సూ | సె | సే | సై | సొ | సో | సౌ | సం | సః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స్స | | | | | | | | | | | | | |

SCERT TELANGANA

ఆ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లను రాయండి.





________ ________ ________

ఇ) కింది వాక్యాలలో బొమ్మలకు బదులు పదం ఉంచి వాక్యాలను రాసి, చదువండి.

1) రాజు  పై కిరీటం ఉన్నది.

______________________________

2) మా ఊరికి  వచ్చింది.

______________________________

3)  తో బొమ్మ గీస్తాను.

______________________________

4) శ్రీరాముడు  ను విరిచాడు.

______________________________

ఈ) నీ మిత్రుడి గురించి తెలుసుకొని రాయండి.

1) పేరు : ________
2) అమ్మ పేరు : ________
3) నాన్న పేరు : ________
4) ఊరి పేరు : ________
5) ఇష్టమైన పువ్వు : ________
6) ఇష్టమైన రంగు : ________
7) ఇష్టమైన ఆట : ________

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఉ) బస్సు గురించి రాయండి.



## IV సృజనాత్మకత



అ) కింది బొమ్మను చూసి కథను ఊహించి చెప్పండి, రాయండి.




SCERT TELANGANA



# 18. పెళ్ళి ( ళ - ్ళ )

**సరళ** : అమ్మా! ఏమిటది? ఏమి చదువుతున్నావు?

**అమ్మ** : ఇది పెళ్ళిపత్రిక

**సరళ** : ఎవరి పెళ్ళిపత్రిక? పెళ్ళిపత్రికను ఎవరు పంపారమ్మా!

**అమ్మ** : మామయ్య పెళ్ళికదా! తాతయ్య వాళ్ళు ఈ పెళ్ళి పత్రికను పంపించారు.

**సరళ** : ఐతే ఈ పెళ్ళికి మనం వెళదామా అమ్మా!

**అమ్మ** : అవును! మామయ్య పెళ్ళికి తప్పకుండా వెళ్ళాలి.

**సరళ** : భలే! భలే! మనం పెళ్ళికి వెళుతున్నాం.



SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి



అ) మీరెప్పుడైనా పెళ్ళి పత్రికను చూశారా? దానిలో ఏమేమి ఉంటాయి?

ఆ) మీరు ఎవరి పెళ్ళికైనా వెళ్ళారా? అక్కడ మీకు ఏమేమి ఉంటవో చెప్పండి.

# II చదువండి



అ) కింది పదాలు పాఠంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| పెళ్ళి | వాళ్ళు | కళ | వెళ్ళారు |
| వెళదామా | వెళుతున్నాం | | |

ఆ) కింది పదాలను చదువండి. ' ళ ' ఒత్తు ( ్ళ ) ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| కాళ్ళు | మల్లె | తల్లి | నీళ్ళు | పల్లె |
| పళ్ళు | చల్ల | గోళ్ళు | బల్ల | వేళ్ళు |
| బిళ్ళ | ముళ్ళు | పెళ్ళి | బల్లి | కళ్ళు |
| మళ్ళీ | జోళ్ళు | చెల్లె | కోళ్ళు | కీళ్ళు |
| తాళ్ళు | రాళ్ళు | గొళ్ళెం | పళ్ళెం | కళ్ళెం |
| తెల్లగా | తొక్కుడు | కుచ్చిళ్ళు | గుళ్ళోపెళ్ళి | |

ఇ) కింది పదాలను చదువండి.

తపస్సు ఉత్సాహం జ్యోత్స్న

పైన ఇచ్చిన పదాలు చదివారు కదా! తేడాలు గమనించండి.

'తపస్సు' పదంలో 'స' కు '్స' ఒత్తు వచ్చింది. ఇలా ఏ అక్షరానికి అదే ఒత్తు వస్తే దానిని "ద్విత్వాక్షరం" అంటారు.

SCERT TELANGANA

‘ఉత్సాహం’ పదంలో ‘తా’ కు ‘స’ ఒత్తు వచ్చింది. ఇలా ఒక అక్షరానికి వేరొక అక్షరపు ఒత్తు వస్తే దానిని “సంయుక్తాక్షరం” అంటారు.

‘జ్యోత్స్న’ పదంలో ‘త’ అనే అక్షరానికి ‘స’ మరియు ‘న’ ఒత్తు వచ్చాయి. ఇలా ఒక అక్షరానికి రెండు ఒత్తులు వచ్చినట్లయితే దానిని “సంశ్లేషాక్షరం” అంటారు.

**ఈ) కింది పదాలను చదువండి. ఈ పదాలను పట్టికలో రాయండి.**

| | | | |
|---|---|---|---|
| ఇస్త్రీ | మేస్త్రీ | కుక్క | బొమ్మ |
| రాత్రి | పప్పు | అస్త్రం | శాస్త్రం |
| వస్త్రం | శబ్దం | రాష్ట్రం | వర్షం |
| ఉషస్సు | వస్తువు | పుస్తకం | సూర్యుడు |
| ఉయ్యాల | కత్తెర | బుర్రకథ | ఉష్ట్రపక్షి |
| సంవత్సరం | స్వాతంత్ర్యం | మహర్షి | చక్రం |

| ద్విత్వాక్షర పదాలు | ద్విత్వాక్షర పదాలు | ద్విత్వాక్షర పదాలు |
|---|---|---|
| | | |

**ఉ) పదాలను జతపరిచి వాక్యాలను రాయండి.**

| | | |
|---|---|---|
| తలుపుకు | బల్లి | ఉదా:– తలుపుకు గొళ్ళెం ఉండాలి. |
| గోళ్ళకు | పెళ్ళి | ________________ |
| గోడమీద | గొళ్ళెం | ________________ |
| గుళ్ళో | రంగు | ________________ |
| కొబ్బరి | బిళ్ళలు | ________________ |
| బొట్టు | నీళ్ళు | ________________ |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

# III రాయండి

అ) కింది గుణింతాన్ని చదవండి. కింది గడిలో ' ళ ' ఒత్తు ( ్ళ ) చేర్చి రాయండి. పలుకండి.

| ళ | ళా | ళి | ళీ | ళు | ళూ | ళె | ళే | ళై | ళొ | ళో | ళౌ | ళం | ళః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ళ్ళ | | | | | | | | | | | | | |

ఆ) కింది బొమ్మల పేర్లు చూడండి. రాయండి.

________ ________ ________ ________

ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలను రాయండి.

| | | | |
|---|---|---|---|
| గు | గో | బ | రా |
| కీ | ళ్ళు | క | ళ్ళెం |
| ము | జో | తే | తా |
| వే | నీ | ప | కో |

ఉదా: తాళ్ళు ________

ఈ) కింది పదాలతో వాక్యాలను రాయండి.

1. గొళ్ళెం : ________
2. నీళ్ళు : ________
3. గోళ్ళు : ________

SCERT TELANGANA

ఉ) కింది పట్టిక ఆధారంగా వాక్యాలను రాయండి.

| | | |
|---|---|---|
| పున్నమి | సత్యమునే | ఆరోగ్యం |
| ఆవు | కనిపించే | బలం |
| ఎప్పుడు | పాలు | చల్లన |
| సంతోషమే | వెన్నెల | పలకాలి |
| తల్లిదండ్రులు | సగం | దైవాలు |

1) ______

2) ______

3) ______

4) ______

5) ______

# IV సృజనాత్మకత

బొమ్మలో అమ్మాయి, అబ్బాయికి పేర్లు పెట్టండి. చెట్లకు నీళ్ళు పోస్తూ ఏం మాట్లాడుకుంటున్నారో ఊహించి రాయండి.



SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 19. పరమానందయ్య శిష్యులు




1) పరమానందయ్య తన శిష్యులతో కలిసి ఊరికిపోతున్నాడు.



2) బండిలోంచి ఒక రాగిచెంబు కిందపడింది. శిష్యులు దానిని చూశారు. కాని ఊరుకున్నారు.



3) గురువుకు కోపం వచ్చింది. కింద పడిన వాటిని బండిలో వెయ్యాలని చెప్పాడు.



4) కొంచెంసేపటికి ఎద్దు పెండ వేసింది. శిష్యులు పెండను తీసి బండిలోవేశారు.

**ఆ తర్వాత ఏం జరిగిందో చెప్పండి.**



## ఇవి చేయండి



## I. వినడం-మాట్లాడడం



అ) పరమానందయ్య శిష్యుల కథను సొంతమాటల్లో చెప్పండి.

ఆ) శిష్యుల అమాయకత్వాన్ని చూసి గురువు ఏమని ఉంటాడు?

## II. ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని చెప్పడం



**అ) పాఠం ఆధారంగా కింది వాక్యాలను తప్పు, ఒప్పులుగా గుర్తించండి.**

1) పరమానందయ్య గుర్రం బండిలో ఊరికి పోతున్నాడు. ( )

2) శిష్యులు పెండను తీసి బండలో వేశారు. ( )

3) బండి నుండి బిందె జారిపడ్డది. ( )

4) ఎద్దుల బండి వెనుక శిష్యులు నడుస్తున్నారు. ( )

5) గురువుకు కోపం వచ్చింది. ( )

**ఆ) కింది పదాలలో అక్షరాలు తారుమారుగా ఉన్నాయి. అక్షరాలు సరిచేసి సరైన పదం రాయండి.**

1) రువుగు ______________

2) రమాదయ్యపనం ______________

3) బుంచెగిరా ______________

4) డపెం ______________

5) కోంప ______________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఇ) కింది పేరాను చదువండి. ప్రశ్నలను తయారు చేయండి.

మన రాష్ట్రం పేరు తెలంగాణ. మన రాష్ట్రం 2014 సంవత్సరం జూన్ 2వ తేదీనాడు ఆవిర్భవించింది. తెలంగాణ రాష్ట్రానికి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు మొదటి ముఖ్యమంత్రి. రెండవసారి కూడా ఆయనే ముఖ్యమంత్రి. మన రాష్ట్రంలో హరితహారం, మిషన్‌కాకతీయ, మిషన్ భగీరథ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు వంటి ఎన్నో పథకాలను అమలుచేస్తున్నారు. మిషన్ కాకతీయ పథకంవల్ల తెలంగాణలోని చెరువులు నీటితో కళకళలాడుతున్నవి.

1) ______________________

2) ______________________

3) ______________________

4) ______________________

5) ______________________

## III. రాయడం



అ) పరమానందయ్య శిష్యులు ఎలాంటివారు?

______________________

______________________

______________________

ఆ) పరమానందయ్య శిష్యుల చిత్రకథను సొంత మాటల్లో రాయండి.

______________________

______________________

______________________

______________________

______________________

SCERT TELANGANA


## IV. పదజాలం



అ) కింది పదాల వరుసలను చదువండి. వాటిలో వేరుగా ఉన్న పదాన్ని గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1) | ఎద్దు | మేక | ఆవు | నక్క |
| 2) | సైకిలు | స్కూటరు | బండి | ఆటో |
| 3) | ఉపాధ్యాయుడు | శిష్యుడు | గురువు | ఆచార్యుడు |
| 4) | శిష్యుడు | విద్యార్థి | గురువు | అభ్యాసకుడు |
| 5) | కోపము | సంతోషము | ఆనందము | ఉల్లాసము |

ఆ) కింద ఇచ్చిన పదానికి సంబంధించిన మరికొన్ని పదాలను రాయండి. వాటితో వాక్యాలను రాయండి.




ఉదా:- ఎద్దులు బండిని లాగుతాయి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

SCERT TELANGANA

## V. సృజనాత్మకత



అ) పరమానందయ్య శిష్యులు పాఠాన్ని నాటకీకరణ చేయండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 20. పొడుపు కథలు

1) కాళ్ళు లేవుగాని నడుస్తుంది.
కళ్ళు లేవుగాని ఏడుస్తుంది.

జ: మేఘం



2) పొట్టి వానికి పుట్టెడు అంగీలు.

జ: ఉల్లిపాయ



3) చెయ్యని కుండ, పొయ్యని నీళ్ళు,
వెయ్యని సున్నం, తియ్యగ ఉండు.

జ: కొబ్బరికాయ




4) చూస్తే చూసిందిగాని కళ్ళు లేవు.
నవ్వితే నవ్వింది గాని నోరులేదు.

జ: అద్దం



5) తెల్లని బంతి చల్లని బంతి
అందని బంతి ఆడని బంతి

జ: చందమామ




6) తెల్లటి పొలంలో నల్లటి విత్తనాలు.
చేత్తో చల్లుతారు. నోటితో ఏరుతారు.

జ: అక్షరాలు




SCERT TELANGANA



## ఇవి చేయండి

## I. వినడం-మాట్లాడడం 

అ) ఒకరు పొడుపు కథ చెప్తే, ఇంకొకరు జవాబు చెప్పండి.

ఆ) ఇంకొన్ని పొడుపు కథలు చెప్పండి.

## II. ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని చెప్పడం 

అ) పాఠం చదువండి. 'ఒత్తు' ఉన్న పదాలను గుర్తించండి.

______ ______ ______

______ ______ ______

______ ______ ______

ఆ) కింది పొడుపు కథలలోని పదాలు తారుమారయ్యాయి. సరిచేసి రాయండి.

1) పుట్టెడు వానికి అంగీలు పొట్టి

______

2) నల్లటి పొలంలో విత్తనాలు తెల్లటి చల్లుతారు నోటుతో ఏరుతారు చేత్తో

______

3) నీళ్ళు కుండ సున్నం ఉండు తియ్యగ చెయ్యని పొయ్యని వెయ్యని

______

SCERT TELANGANA

## ఇ) కింది పొడుపు కథలు చదువండి. సరైన జవాబును గుర్తించండి.

1) ఆకాశంలో ఉంటుంది మేఘం కాదు. తోక ఉంటుంది కోతికాదు. (చంద్రుడు, పతంగి)

2) తోకలేని పిట్ట ఆకలెరుగని పిట్ట తొంబై ఆమడలు పోతుంది. (ఉత్తరం, కాకి)

3) చిటారు కొమ్మమీద మిఠాయిపొట్లం. (జిలేబి, తేనెపట్టు)

4) నాకు కాళ్ళు లేవు చేతుల్లేవు కాని నడుస్తాను. (సైకిలు, పాము)

5) మూట విప్పితే ముత్యాలు. (దానిమ్మ పండు, మామిడి పండు)

# III. రాయడం



## అ) కింది ప్రశ్నలకు జవాబు రాయండి.

1) ఉల్లి గడ్డతో ఏమేం చేస్తారు?

_______________

_______________

2) కొబ్బరి చెట్టు వల్ల ఉపయోగాలు ఏమిటి?

_______________

_______________

# IV. పదజాలం



## అ) కింది పదాలతో వాక్యాలను రాయండి.

1) అంగీ : _______________


2) కళ్ళు : _______________

3) కాళ్ళు : _______________

4) విత్తనాలు : _______________

SCERT TELANGANA

ఆ) కింద ఇచ్చిన పదానికి సంబంధించిన మరికొన్ని పదాలను రాయండి. వాటితో వాక్యాలు రాయండి.




ఉదా:– చందమామ వెన్నెల ఇస్తాడు.

______________________

______________________

______________________

______________________

______________________

## V. సృజనాత్మకత



అ) మీరు పొడుపు కథలు రాయగలరా? ప్రయత్నించండి.

ఉదా:– పచ్చగా ఉంటాను, పుల్లగా ఉంటాను, షర్బత్ మీకు ఇస్తాను. ఎవరిని నేను?

జవాబు:– నిమ్మకాయ

1) మామిడికాయ ______________________

జ) ______________________

2) ______________________

జ) ______________________

3) ______________________

జ) ______________________

SCERT TELANGANA



# 21. సామెతలు

1) ముందుకు పోతే నుయ్యి, వెనక్కి పోతే గొయ్యి.

2) గోరంత దీపం కొండంత వెలుగు.

3) ఉన్న మాట అంటే ఉలిక్కిపడ్డట్టు.

4) కళ్ళు మూసుకుని పిల్లి పాలు తాగినట్టు.

5) ఉలి దెబ్బ తింటేనే శిల శిల్పం అవుతుంది.



SCERT TELANGANA



## ఇవి చేయండి




### I. వినడం-మాట్లాడడం



అ) పాఠంలో కొన్ని సామెతలు చదివారు కదా! ఒక్కొక్క దాని గురించి మీకేమి అర్థమైందో చెప్పండి.

ఆ) మీ భాషలో మీకు తెలిసిన కొన్ని సామెతలు చెప్పండి. అర్థం చెప్పండి.

### II. ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని చెప్పడం



అ) పాఠం చదువండి. ఒత్తు ఉన్న పదాలను గుర్తించండి. రాయండి.

______ ______ ______

______ ______ ______

______ ______ ______

ఆ) కింది సామెతలలోని పదాలు తారుమారయ్యాయి. వాటిని సరిచేసి రాయండి.

1) దీపం వెలుగు కొండంత గోరంత

______________________

2) వెనుకకు నుయ్యి గొయ్యి ముందుకు పోతే పోతే

______________________

3) పాలు పిల్లి తాగినట్టు మూసుకుని కళ్ళు

______________________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఇ) పాఠంలోని సామెతలలో కొన్ని ప్రాస పదాలు ఉన్నవి కదా! మీరు మరికొన్ని రాయండి.

ఉదా: గోరంత - కొండంత

______ - ______

______ - ______

______ - ______

## III. రాయడం



అ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) "అడగందే అమ్మయినా అన్నం పెట్టదు!" అనే సామెతను ఎందుకు చెపుతారు?

______________________________

______________________________

2) సామెతలను ఎందుకు నేర్చుకోవాలి?

______________________________

______________________________

## IV. పదజాలం



అ) కింద పట్టికలో చూపినట్టు ఏకవచన, బహువచన పదాలు రాయండి.

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| కన్ను | కళ్ళు |
| పిల్లి | |
| దీపం | |
| | శిలలు |
| | పాలు |

SCERT TELANGANA

ఆ) కింది పదాలతో వాక్యాలు రాయండి.

1) శిల్పం : ______________________________

2) వెలుగు : ______________________________

3) ఉలిక్కిపడు : ______________________________

## V. సృజనాత్మకత



అ) మీ పాఠశాలలోని గ్రంథాలయం నుండి ఏదైనా ఒక కథల పుస్తకం తీసుకోండి. మీకు నచ్చిన కథను చదువండి. ఆ కథ గురించి సొంతమాటల్లో రాయండి.

SCERT TELANGANA